తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యపేట యాద్రాద్రి భువనగిరి
శనివారం
09 నవంబర్ 2024
పేజీలు : 08
Follow :

## యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ్మస్వామి వారిని పుట్టినరోజు సందర్భంగా

# దర్శించుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో నవంబర్ 8 (జనం సాక్షి) :** యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ్మస్వామి వారినిశుక్రవారం రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ్మస్వామి కుటుంబ సమేతంగా స్వామి వారిని దర్శించుకున్నారు.రాష్ట్ర ముఖ్య మంత్రి తో పాటు పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, టూరిజం సినిమా టోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య, సీ ఎస్ శాంతి కుమారి, ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి, యమ్ పీ లు చామల కిరణ్ కుమార్ రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే కుంభ అనిల్ కుమార్ రెడ్డి, దేవాదాయశాఖ కమీషనర్ హనుమంత్ కె. జండగే జిల్లా కలెక్టర్ హనుమంతరావు , రాచకొండ సి పి సుధీర్ బాబు వేద పండితులు, అర్చకులు, దేవస్థాన కార్యనిర్వహణాధికారి భాస్కర్ రావు వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ముందుగా స్వామి వారి పుష్కరిణి వద్ద స్నాన సంకల్పన గావించారు. అఖండ జ్యోతి దీపారాధన సమర్పించారు. తూర్పు రాజగోపురం ద్వారా ముఖ్యమంత్రి, మంత్రులు ఆలయంలోనికి ప్రవేశించారు. ఆధ్వర్యంలో ప్రధాన అర్చకులు, వేద పండితులు ఆలయ సంప్రదాయంతో పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. ధ్వజ స్తంభం వద్ద మొక్కి తదుపరి స్వామి వారి అంతరాలయంలో అర్చన పూజలు నిర్వహించారు. దర్శనానంతరం ముఖ్యమంత్రి కి మహా మండపంలో వేద మంత్రాలతో వేదాశ్వీరచనం గావించడం జరిగింది. రాష్ట్ర దేవాయదాయ శాఖప్రిన్సిపాల్ సెక్రటరీ శైలజ రామయ్యర్ ముఖ్య మంత్రి, మంత్రులను శాలువాతో సత్కరించారు. స్వామి వారి మెమొంటోను అందచేశారు. ఆలయ అనువంశిక ధర్మకర్త బి. నరసింహమూర్తి స్వామివారి ప్రసాదాన్ని అందచేశారు.

# ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

### మూసి పునర్జీవన పాదయాత్రకు బైక్ ర్యాలీగా వెళ్లిన కాంగ్రెస్ శ్రేణులు



రామన్నపేట, నవంబర్ 8 (జనంసాక్షి) :
మండల కేంద్రంలోని సుభాష్ సెంటర్ తోపాటు వెల్లంకి గ్రామపంచాయతీ వద్ద రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ శ్రేణులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. వలిగొండ మండలం సంగెం గ్రామంలోని భీమలింగం కత్వా వద్ద మూసీ ప్రక్షాళన, పునర్జీవన పాదయాత్రకు సంఘీభావంగా కాంగ్రెస్ కార్యకర్తలు,

మిగతా 2లో..

## నాగార్జునసాగర్ ఎడమ కాలువలో పడి యువకుడు మృతి



పెన్ పహాడ్ నవంబర్ 08 (జనం సాక్షి): ఇంటి నుండి బయటికి వెళ్లిన యువకుడు నాగార్జునసాగర్ ఎడమ కాలువలో శివమై తేలిన సంఘటన మండల పరిధిలోని అన్నారం బ్రిడ్జి గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది స్టేషన్ హౌస్ అధికారి ఆంగోత్ యాదగిరి తెలిపిన వివరాలు ప్రకారం గ్రామానికి చెందిన కళ్లెం సుధాకర్ (20) గురువారం మధ్యాహ్నం ఒంటిగంటకు తన బైక్ పై ఇంటి నుండి బయటకి వెళ్ళి తిరిగి రానందున సుధాకర్ యొక్క కుటుంబ సభ్యులు అతనిని గురించి వెతుకుతూ శుక్రవారం ఉదయం 6:00గంటలకు సాగర్ ఎడమ కాలువ కట్ట పై సుధాకర్ కు చెందిన ద్విచక్ర వాహనం, సెల్ ఫోన్, కాళ్లకు ధరించిన చెప్పులు లభించగా అనుమానంతో మృతుడి సోదరుడైన కళ్లెం నాగరాజు కాలవ వెంట వెళుతూ వాకప్ చేయగా సుధాకర్ యొక్క మృత దేహం గరిడేపల్లి మండలం కుతుబ్ షా పురం గ్రామ రిజర్వాయర్ నందు 11:00గంటలకు లభించినదని తెలిపారు మృతుడి సోదరుడైన నాగరాజు ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు మృతుడు ప్రమాదవశాత్తు కాలువలో పడ్డాడా... లేక ఇంకా ఏమైనా జరిగిందా అనే అనుమానాలు వెంటాడుతున్నాయి మృతికి గల కారణాలు తెలియాల్సి ఉంది...

## కుటుంబ సర్వే పారాలను ఎంపీడీవో కార్యాలయలలో భద్రపరచాలి

### కలెక్టర్ ఇలా త్రిపాఠీ

నల్లగొండ బ్యూరో,నవంబర్ 8,(జనం సాక్షి)
పూరించిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ఫారాలను ఎంపీడీవో కార్యాలయాలలో భద్రపరచాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు.సామాజిక, ఆర్థిక,విద్య,ఉపాధి,రాజకీయ మరియు కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా ఈ నెల 9 నుండి నిర్వహించనున్న ఫారాలు నింపే కార్యక్రమాన్ని తప్పులు లేకుండా చేయాలని ఆమె అన్నారు.ఈ విషయమై శుక్రవారం ఆమె జిల్లా అధికారులతో టెలికాన్ఫరెన్సు నిర్వహించారు.ఎన్యుమరేటర్లు ఫారాల భద్రతతో పాటు,రిజిస్టర్లను ఖచ్చితంగా నిర్వహించేలా జిల్లా అధికారులు చర్యలుతీసుకోవాలన్నారు.ఫారాలలో కుటుంబ వివరాలన్నీటిని నింపడంతో పాటు,డేటా ఎంట్రీని చేసేందుకు డాటా ఎంట్రీ ఆపరేటర్లను,కంప్యూటర్లను గుర్తించాలని తెలిపారు.ప్రజాపాలన సందర్భంగా వాడిన కంప్యూటర్లను సమగ్ర సర్వేకు వినియోగించుకోవాలని,ఒకవేళ సరిపోనట్లయితే కొత్తవి గుర్తించాలని చెప్పారు.ఎన్యుమరేటర్లు సర్వే పూర్తి చేసిన అనంతరం వారికి కేటాయించిన కార్యాలయానికి వెళ్లి డేటా ఎంట్రీ చేయించాలని చెప్పారు.తర్వాత తిరిగి ఫారాలను అక్కడే భద్రపరచాలని ఆదేశించారు.అదన కలెక్టర్ జై శ్రీనివాస్ జిల్లాస్థాయి అధికారులు ఈ టెలికా కు హాజరయ్యారు.



## ఏరియా హాస్పిటల్‌ను సందర్శించిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం

భద్రాచలం నవంబర్ 8(జనం సాక్షి):

భద్రాచలం ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ ని శుక్రవారం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, ఐటీడీఏ పీవో బి రాహుల్ క్షుణ్ణంగా పరిశీలించారు. చికిత్స పొందుతున్న రోగుల పరిస్థితులను, హాస్పిటల్ స్థితిగతులను అణువణువునా తిరుగుతూ అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏ ఆర్ టి సెంటర్, పిల్లల సంరక్షణ కేంద్రం, ల్యాబ్స్ , లేబర్ రూమ్స్, క్యాజువాలిటీ, మార్చురీ, ఆయుర్వేద వైద్యశాల, పరిసర ప్రాంతాలను వాటి స్థితిగతులను సంబధిత అధికారుల ద్వారా అడిగి తెలుసుకొని తీసుకోవాల్సిన జాగ్రత్తలను వైద్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్రామకృష్ణ, ఆర్ ఎం ఓ డా?సంతోష్, డాక్టర్ విజయరావు, డాక్టర్ శ్రీనిధి, డాక్టర్ ప్రమీలరాణి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## సమయానికి ప్రాధాన్యత ఇస్తే ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చు

జనం సాక్షి ప్రతినిధి, సుజాతనగర్ (నవంబర్ 8)

విద్యార్థులు సమయానికి ప్రాధాన్యతను ఇస్తే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చు అని ప్రాజెక్ట్ ఆఫీసర్ భద్రాచలం బి. రాహుల్ అన్నారు. మండలంలోని వేపల గడ్డనందుగల అబ్దుల్ కలాం ఇంజనీరింగ్ కళాశాల నందు శుక్రవారం నాడు ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జేఎన్టీయూ ప్రొఫెసర్ ఎన్వి రమణ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ చావా లక్ష్మీనారాయణ లతో కలిసి ప్రజ్వల చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు అనంతరం ఆయన మాట్లాడుతూ ఎంజాయ్మెంట్ తో పాటుగా చదువుకు సైతం సమయాన్ని కేటాయిస్తే మీరు అనుకున్న లక్ష్యాన్ని సాధించవచ్చని అన్నారు. పదవ తరగతి వరకు ప్రభుత్వ పాఠశాలలో తెలుగు మీడియం నందు విద్యను అభ్యసించానని,ఇంటర్మీడియట్ లో కష్టపడి చదవడం ద్వారా ఎన్ఐటి వరంగల్ నందు ఈఈఈ బ్రాంచ్ నందు సీట్ సాధించానని అనంతరం సివిల్స్ నందు మొదటి అటెంప్ట్ లోనే ఐఎఎస్ సాధించానని అన్నారు. ప్రతి ఒక్కరు మీ లక్ష్యాన్ని నిర్దేశించుకొని అది సాధించేందుకు కష్టపడాలని అన్నారు.మూడు నెలల్లో ఐటిడిఏ ద్వారా ట్రైబల్ మ్యూజియం ఏర్పాటు చేస్తున్నామని అది భద్రాచలం రామాలయంకు వచ్చే భక్తులతో పాటుగా విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. సెకండ్ ఇయర్ విద్యార్థులు ఫస్ట్ ఇయర్ విద్యార్థులకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ దయాకర్,అమరావతి ఎడ్యుకేషన్ టెక్నాలజీస్ డైరెక్టర్ రమేష్, హెచ్ఓడి లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

నాయకులు భారీ సంఖ్యలో బైక్ ర్యాలీలతో బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, గంగుల రాజిరెడ్డి, ఎండి జమ్మిరుద్దీన్, పూస బాల కిషన్, తిమ్మాపురం మహేందర్ రెడ్డి, గుత్తా నర్సిరెడ్డి, గోదాసు పృథ్వీరాజ్, వనం చంద్రశేఖర్, రామిని రమేష్, జెల్ల వెంకటేశం, ఎండి రెహాన్, ఎండి అక్రం, నాసర్, పెద్దగోని వెంకటేష్, గోపాల్ రెడ్డి, పబ్బు మల్లేష్, వెల్లంకి గ్రామ మాజీ ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## గిరిజన కార్మికుల ఆకలి బాధలు తీర్చండి

### పెండింగ్ వేతనాలు చెల్లించకపోతే సమ్మె చేస్తాం

భద్రాచలం నవంబర్ 8( జనం సాక్షి):

గిరిజన కార్మికుల ఆకలిబాధలు తీర్చండి లేదంటే సమ్మె చేస్తామని సిఐ టి యు నాయకులు జి పద్మ, జిల్లా కమిటీ సభ్యులు నకరికంటి నాగరాజు, పియంహెచ్ హాస్టల్ వర్కర్స్ డిమాండ్ చేశారు. శుక్రవారం జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ 22నెలలుగాను ఐటిడిఎ పిఒ 6నెలల జీతం ఇచ్చారని ఇంకా16నెలల జీతాలు రావలసి ఉందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా టీం హెచ్ హాస్టల్ ఔట్సోర్సింగ్ వర్కర్లకు రావలసిన రూ12 కోట్లు, మనజిల్లాకు రూ. 2.33కోట్లు చెక్కులను జూలై 2నుంచి ఆర్థిక శాఖ పరిధిలో పెండింగ్లో ఉన్నాయని, వాటిని వెంటనే పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. పరిష్కరించక పోతే సమ్మెచేస్తామని హెచ్చరించారు. ఆకలికేక దీక్షలకు గిరిజన సంక్షేమ పరిషత్ మద్దతు పియంహెచ్ వర్కర్ల ఆకలికేకదీక్షలకు గిరిజన సంక్షేమ పరిషత్ (జి.యస్ పి)రాష్ట్రనాయకులు పాయంసత్యనారాయణ మద్దతు తెలిపారు.వేతనాలు ఇవ్వకుండా పనిచేయించుకోవటం అన్యాయమని అన్నారు. .జీతాలకోసం తాము కూడా ఐటిడిఎ పిఒ నుకలిసి వినతిపత్రం ఇస్తామని పాయం సత్యనారాయణ తెలిపారు. ఈ దీక్షలకు ఆదివాసి గిరిజనసంఘం నాయకులు కామరాజు,విష్ణు,సురేష్ మద్దతు పలికారు.రెండవరోజు దీక్షలలో హాస్టల్ వర్కర్స్ యూనియన్ నాయకులు స్వరూప, జయ, జ్యోతి, ఈసం స్వరూప, లక్ష్మి,శ్యామల , శ్రీను, రామయ్య తదితరులు పాల్గొన్నారు.



## అనన్య సాయి ఇండియా జట్టుకు ఆడటం ఖాయం

### టిడిపి నాయకులు ఎస్.కె అజీమ్

భద్రాచలం, నవంబర్ 8 (జనం సాక్షి): పట్టణం కు చెందిన అనన్య సాయి హెచ్ సి ఎ అండర్ 15 ఉమెన్స్ స్టేట్ జట్టుకు వైస్ కెప్టెన్ గా నియామకం కావడం అభినందనీయమని, భవిష్యత్తులో భారత మహిళా జట్టుకు అనన్య ఆడటం ఖాయమని తెలుగుదేశం పార్టీ మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి, ఎస్.కె అజీమ్ తెలిపారు..

శుక్రవారం జరిగిన అనన్య అభినందన కార్యక్రమంలో అజీమ్ పాల్గొని మాట్లాడుతూ... మారుమూల భద్రాచలం ప్రాంతం నుంచి హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ స్థాయికి అనన్య ఎదగటం ప్రతి ఒక్కరు గర్వించదగ్గ విషయం అన్నారు. భద్రాచలం ప్రాంతంలో క్రికెట్ అభివృద్ధికి పాటుపడుతున్న బెస్ట్ క్రికెట్ అకాడమీకి ఆయన అభినందనలు తెలిపారు.ఇక్కడ కోచింగ్ తీసుకున్న అనన్య క్రికెట్లో రాణించటం సంతోషకరమన్నారు. అనన్య తల్లిదండ్రులకు ఈ సందర్భంగా ఆయన అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక క్రికెటర్స్ ఆనంద పాల్,లల్లు, కుప్పాల తేజ తదితరులు పాల్గొన్నారు.



## అల్లం సిగలో మరో అవార్డు

### బెస్ట్ బస్ స్టేషన్ మేనేజర్ గా పురస్కారం అందుకున్న అల్లం

భద్రాచలం నవంబర్ 8 (జనం సాక్షి):

భద్రాచలం డిపోలో బస్ స్టేషన్ మేనేజర్ గా విధులు నిర్వహిస్తున్న అల్లం నాగేశ్వరరావు ఎంతో అంకితభావంతో పని చేస్తూ ఉంటారు. ప్రయాణికుల సౌకర్యార్థం మంచినీరు అందించేందుకు లయన్స్ క్లబ్ ద్వారా ఆర్వో ప్లాంట్ వాటర్ కూలర్ ఏర్పాటు చేయించారు. అలాగే బస్టాండ్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించారు. బస్టాండ్లో అనాథ వృద్ధులు ఉంటే వారి వివరాలు సేకరించి వారికి చార్జీకి డబ్బులు సమీకరించి వారిని వారి కుటుంబ సభ్యుల వద్దకు పంపిస్తారు. ఇంటికి వెళ్లేందుకు ఇష్టపడని వారిని తానే స్వయంగా స్థానిక వృద్ధాశ్రమానికి తీసుకెళ్లి జాయిన్ చేస్తారు. ఇటీవల 30 గ్రాముల బంగారం పోగొట్టుకున్న ఓ స్త్రీకి ఎంతో చాకచక్యం తో వ్యవహరించి ఆ వస్తువును దొరికించి ఆమెకు అప్పగించారు. గతంలో బెస్ట్ స్టేషన్ మేనేజర్ అవార్డు కింద వచ్చిన రూ.5వేలతో కొంత డబ్బులు సమకూర్చి ప్రతి ప్లాట్ ఫామ్ కు బస్సుల సమయం తెలియ పరిచేందుకు సౌండ్ బాక్సులు ఏర్పాటు చేశారు. ఈయన సేవలను గుర్తించి శుక్రవారం కొత్తగూడెంలో జరిగిన ఖమ్మం రీజియన్ స్థాయి ప్రగతి చక్రం పురస్కారాల్లో అల్లం నాగేశ్వరరావు కు బెస్ట్ బస్ స్టేషన్ మేనేజర్ గా ఖమ్మం రీజినల్ మేనేజర్ సరిరామ్, డిప్యూటీ రీజినల్ మేనేజర్ పవిత్ర, అవార్డు అందజేశారు. ఇతను ప్రవృత్తి రీత్యా కళాకారుడు భద్రాద్రి కళాభారతి సంస్థ నిర్వాహకుడు కూడా. భద్రాచల పట్టణంలో గత 23 ఏళ్లుగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తూ, ఇతర రాష్ట్రాలలో పలు నాటికలను ప్రదర్శిస్తూ భద్రాచల పట్టణ ప్రజల మన్ననలను పొందారు.

## పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వైద్య శిబిరం..



పినపాక, నవంబర్ 08(జనం సాక్షి):

మండల పరిధిలోని ఐలాపురం మినీ గురుకుల పాఠశాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర డాక్టర్ దుర్గా భవాని ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో విద్యార్థిని విద్యార్థులకు సాధారణ పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. శీతాకాలంలో సాధారణంగా వచ్చే దగ్గు, జలుబు ఉన్న వారందరికీ మూడు రోజుల వరకు మందులు ఇచ్చి తగు జాగ్రత్తలు తీసుకోవాలి అని చెప్పారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ దుర్గా భవాని, హెచ్ఈఓ హనుమంత్, హెల్త్ అసిస్టెంట్ వెంకటే, ఏఎన్ఎం కృష్ణవేణీ, స్కూల్ ఉపాధ్యాయురాల్లు, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## వెనుకబడిన ఎస్సీ కులాలను ప్రభుత్వం ఆదుకోవాలి : బొమ్మెర శ్రీనివాస్..

పినపాక, నవంబర్ 08(జనం సాక్షి):

షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి పినపాక మండలం కమిటీ ఆధ్వర్యంలో మండల తాసిల్దార్ కు వినతి పత్రం ఇచ్చే కార్యక్రమం జరిగింది. పినపాక సెంటర్ నుండి మండల తాసిల్దార్ కార్యాలయం వరకు పెద్ద ఎత్తున ర్యాలీ ప్రదర్శన నిర్వహించి తాసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమానికి షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బొమ్మెర శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ఏజెన్సీ ప్రాంత ఎస్సీ కులాలకు తీరని అన్యాయం జరిగిందని, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు హయాంలో 2016లో నూతన రెవెన్యూ చట్టం తీసుకురావడం వల్ల ఏజెన్సీ ప్రాంత ఎస్సి కులాలకు మ్యానువల్ పాణి పంట రుణాలు పొందే అవకాశం కోల్పోయినారని, 2019 లో నూతన పంచాయతీ రాజ్ చట్టం తీసుకురావడం వలన ఏజెన్సీ ప్రాంత ఎస్సీ కులాలను జనరల్ లో కలపడం వలన జడ్పిటిసిలు, ఎంపిటీసీలు లేకుండా అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి ఏజెన్సీ ప్రాంత ఎస్సీ కులాలు కోల్పోయిన స్థానిక రిజర్వేషన్ తిరిగి అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి రాష్ట్ర కోఆర్డినేటర్ ఎనగంటి కృపాకర్, కందె రాములు, ఇనుముల వెంకటేశ్వర్లు, నరాల రాజేష్, సోంపల్లి తిరుపతి, జిమ్మిడి సుమన్, వల్లే పాక నాగేశ్వరరావు, జాడి రాంబాబు, గద్దల వెంకటేశ్వర్లు, జిమ్మిడి శివశంకర్, గోమాస్ గోవర్ధన్, జాడి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# సమాజంలో దోపిడీ దౌర్జన్యాలు ఉన్నంతకాలం విప్లవ పోరాటాలు ఉంటాయి

ఇల్లందు, నవంబర్09(జనంసాక్షి):
భూమి భుక్తీ విముక్తికై పోరు సలిపిన మొదటి తరం విప్లవ కారులతో అడుగులు వేసి ఇల్లందు విప్లవద్యమంలో తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన ఉద్యమ వీరుల పోరాటాన్ని కొనసాగించాలని సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కెచ్చల రంగారెడ్డి,పాయం చిన్న చంద్రన్న లు అన్నారు. ఇల్లందు పట్టణంలో శుక్రవారం చంద్ర కృష్ణమూర్తి ట్రస్ట్ భవన్ లో ఇల్లందు ప్రాంతంలో అమరులైన అమరవీరుల సంస్మరణ సభ సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా ఇల్లందు డివిజన్ కార్యదర్శి ఈసం శంకర్ అధ్యక్షతన జరిగింది. సభా ప్రారంభానికి ముందు సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా నాయకులు, వందలాది మంది ప్రజలు అమరుల స్థూపానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇల్లందు ప్రాంతా అమరుల చిహ్నంగా స్థూపనిర్మాణం చేపట్టేందుకు ప్రజాపంథా పార్టీ పూనుకొని స్థూప శంకుస్థాపనను ప్రజాపంథా పార్టీ నేతలు కెచ్చల రంగారెడ్డి,పాయం చిన్న చంద్రన్న,మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య,చంద్ర అరుణ,ముద్దా భిక్షం, జగ్గన్న లు చేయడం జరిగింది. సభా ప్రాంగణంలో ఇల్లందు ప్రాంత ఉద్యమంలో విప్లవ రాజకీయాలలో పనిచేసి అమరులైన సుమారు 200 మంది చిత్రపటాలను ఏర్పాటు చేయడంతో సభ కు హాజరైన ప్రజలు వారు చేసిన త్యాగాలను, సమాజంలో వారు పంచిన సమానత్వ విలువలను గుర్తు చేసుకుంటూ వారి బాటలో ప్రయాణించాలని నినాదాలతో ఓరెత్తించారు. ఈ సభ ప్రారంభంలో అమరవీరులకు నివాళులర్పిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం ప్రారంభమైన సభలో వారు పాల్గొని మాట్లాడుతూ నక్సల్బరి, శ్రీకాకుళం గోదావరి లోయ పోరాటాల వెల్లువలో భూమి పోరాటాలకు శ్రీకారం చుట్టి ఇప్పటివరకు ఏ ప్రభుత్వాలు చేయలేనటువంటి లక్షలాది ఎకరాల భూమిని పేద ప్రజలకు పంచి పెట్టింది కమ్యూనిస్ట్ విప్లవకారులేనని, ఈ క్రమంలో పేద ప్రజల కోసం పోరాడుతున్న విప్లవకారులను పోలీసులు, భూస్వాములు, గుండాలు ఏకమై అనేక మంది విప్లవకారులను పొట్టన పెట్టుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విప్లవకారులు అసమాన త్యాగాలు చేస్తూ ప్రజలకు అవసరమైన భూమి సమస్య, నిరుద్యోగ సమస్య పరిష్కరించబడాలని, దేశంలో ఆకలి మంటలు,దారిద్ర్యం పోవాలని పోరాడి విప్లవకారులు చీకట్లో మగ్గి ప్రజలకు వెలుతురుని పెంచారని అన్నారు. విప్లవకారుల కృషి ఫలితంగానే విద్యా,వైద్యం,మంచినీటి సమస్య,రాహదారుల సమస్య పరిష్కరించుకొని ప్రజల అభివృద్ధికి బాటలు వేయడం జరిగిందని వారు తెలిపారు. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలో ఆధిపత్య బ్రాహ్మణీయ భావజాలాన్ని విస్తృత పరుస్తూ ప్రజలను, విద్యార్థులను మూఢత్వం వైపు ప్రయాణించేలా విషపు ప్రయత్నాలు కొనసాగిస్తుందని బిజెపి,ఆర్ఎస్ఎస్ కుట్రలను బట్ట బయలు చేస్తూ మతోన్మాదులకు వ్యతిరేకంగా ఉద్యమించాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమాజంలో దోపిడీ దౌర్జన్యాలు ఉన్నంతకాలం విప్లవకారులు పుడుతూనే ఉంటారని సమాజం కోసం పోరాటాలు చేపడతారని వారు అన్నారు. కులం,మతం విద్వేషాలకు, దోపిడీ పీడన లకు వ్యతిరేకంగా సమరశీల పోరాటాలను నిర్వహిస్తూ సమాజ మార్పులో ప్రజలు భాగస్వామ్యం కావాలని వారు పిలుపునిచ్చారు. ఈ సభలో మాచర్ల సత్యం,ఆర్ఎస్సి బోస్, బుర్రవెంకన్న పిఓ డబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు ఎదలపల్లి సావిత్రి, టియుసిఐ జిల్లాకార్యదర్శి, షేక్ యాకూబ్ షావలి, అరుణోదయ రాష్ట్ర అధ్యక్షులు అజ్మీర బిచ్చ, పివైఎల్ రాష్ట్ర కార్యదర్శి వాంకుడోత్ అజయ్ పిడియస్ యూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి కాంపాటి పృథ్వీ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా ఇల్లందు మండల కార్యదర్శి పూణేం కుమార్, ఆవుల కిరణ్, శ్రీరామ్ కోటయ్య, సువర్ణబాక రామ్మూర్తి శాంతయ్య,జర్పుల సుందర్, జూకంటి గాంధీ, బుర్ర రాఘవులు, గుమ్మడి సందీప్, గూగుల్ తేజ, ఎన్వి రాకేష్ ,మల్లేష్ రేసు సరిత,మల్లెల వెంకటేశ్వర్లు, శేషయ్య, రంజాన్, వేముల గురునాథం, కొత్తపల్లి రఘు, పివైఎల్ డివిజన్ కార్యదర్శి దేవా, తదితరులు పాల్గొన్నారు.



# అమరుల త్యాగాల స్ఫూర్తితో పోరాడుదాం

◆ కార్మిక రాజ్య స్థాపన కోసం ఉద్యమిద్దాం

◆ మాస్ లైన్ జిల్లా కార్యవర్గ సభ్యులు నుపా భాస్కర్, కల్లూరి కిషోర్, పార్టీ మండల కార్యదర్శి కోర్సా రామకృష్ణ

ములకలపల్లి, నవంబర్ 8 జనంసాక్షి:
ములకలపల్లి మండలం తిమ్మంపేట పంచాయతీ రాజీవ్ నగర్ గ్రామంలో కామ్రేడ్ మడకం ఎర్రన్న సంస్కరణ సభ ఎంత ఘనంగా నిర్వహించడం జరిగింది.మడకం ఎర్రన్న స్థూపానికి గ్రామ కార్యదర్శి తూర్సం రామ్మూర్తి జెండా ఎగురవేసి అమరవీరుల సంస్కరణ సభకు అధ్యక్షత నిర్వహించడం జరిగింది.ఈ సభకు పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నుపా భాస్కర్,జిల్లా కమిటీ సభ్యులు కల్లూరు కిషోర్,నిమ్మాల రాంబాబు పార్టీ మండల కార్యదర్శి కోర్సా రామకృష్ణ పాల్గొని కామ్రేడ్ మడకం ఎర్రన్న స్థూపానికి ఘనంగా నివాళులర్పించడం జరిగింది.అనంతరం ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ.అమరవీరుల త్యాగాల పోరాటాల స్ఫూర్తితో వారి ఆశయ సాధన కోసం పోరాడడమే వారికి మనం ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు.అమరవీరుల త్యాగాల,పోరాటాల స్ఫూర్తితో వారి ఆశయ సాధనకై పోరాడలని భూమి,బుక్తి,విముక్తి కోసం,దోపిడీ పీడనలు లేని సమ సమాజ స్థాపన కోసం కలలు కని,ఎందరో తమ అమూల్యమైన జీవితాలను ఉద్యమం కోసం అంకితం చేసి,నిజాయితీగా,నిస్వార్ధంగా పనిచేస్తూ,ఆశయ సాధన కోసం తమ అమూల్యమైన ప్రాణాలను అర్పించి అమరులైనారు అన్నారు శ్రమ దోపిడి కి వ్యతిరేకంగా పోరాడలని, కార్మిక రాజ్య స్థాపన కోసం ఉద్యమించాలని.అత్యున్నతమైన వర్గ పోరాటాల సిద్ధాంతం, కమ్యూనిజం కోసం ధారపోసిన త్యాగదనుల చరిత్ర మహెూన్నతమైనదని, దానిని సదా గుర్తు చేసుకోవాలి వారి త్యాగాన్ని,పోరాటాన్ని,సిద్ధాంతాన్ని,ఎత్తి పట్టుకొని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు నడవాలి,ఎర్రజెండా రెపరెపల్లో పోరాటాల సవ్వడిలో అమరమూర్తుల ఆశయాల స్వప్నాలను వీక్షించాలి.



కమ్యూనిస్టు ఉద్యమాలలో ఎందరో తమ ప్రాణాలర్పించారని మాట్లాడారు. ఉద్యమాలలో ప్రాణాలర్పించిన అమరులను యాది చేసుకోవడం మన బాధ్యత మరణించిన అమరుల స్ఫూర్తితో ఉద్యమాలలో ముందుకు పోవాలని మాట్లాడారు.ఈ సభలో అరుణోదయ కళాబృందం ప్రత్యేక ఆకర్షణయంగా నిలిచింది.ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు రైతు సంఘం డివిజన్ కార్యదర్శి నకిరికంటి నాగేశ్వరరావు మండల కమిటీ సభ్యురాలు నూప సరోజిని,వెల్కమ్ చలమన్న పార్టీ గ్రామ కార్యదర్శులు సున్నం కృష్ణ చుక్క వెంకన్న ఊటుకూరు జోగానందం కురుశం కృష్ణమూర్తి మడకం రాజులు మడకం రాజు మడకం గంగులు మడకం నరేంద్ర నాగరాజు స్వయం వెంకటమ్మ కొండ్రు ధర్మరాజు వెలకం వెంకటేష్ స్వయం రాము జయమ్మ లాలమ్మ తదితరులు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ఏర్పాటు చేయ్యాలి

-పత్తి పంటకు గిట్టుబాటు ధర క్వింటాకు10 వేల రూపాయలు ఇవ్వాలి

-తేమ శాతం పేరుతో రైతులను మోసం చేస్తే ఊరుకునేది లేదు

-సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ డిమాండ్

ములకలపల్లి, నవంబర్ 8 జనంసాక్షి:
ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ఏర్పాటు చేసి రైతులు పండించిన పంటలకు మద్దతు ధర కల్పించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని సిపిఎం కార్యాలయంలో జరిగిన మండల కమిటీ సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడారు... రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక రైతులు అవస్థలు పడుతున్నారని ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడా లేదని అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులు పండించిన పంటలకు పత్తి క్వింటాకు 10 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వరి ధాన్యం కోనుగోలు విషయం లో తేమ శాతం పేరుతో మిల్లర్లు దోచుకునే విధానాన్ని పునరుద్ధరించి వరి పంట క్వింటాకు 2800 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం కోనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాకపోవడం తో రైతులు పంట మద్దతు ధర రాక దళారుల మోసంతో నష్ట పోతున్నారని అన్నారు. మార్కెట్ లో పంట కోనుగోలు చేయక రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యం మార్కెట్ లో ధర లేక పంట నిలువ ఉండిపోతుందని పంటకు మద్దతు ధర కల్పించి మార్కెట్ లో ఉన్న ధాన్యం కొనుగోలు చేయాలని,అన్ని రకాల ధాన్యానికి బోనస్ చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య, కార్యదర్శి వర్గ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు, తేజ రమేష్, పార్టీ మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు, పోడియం వెంకటేశ్వర్లు, మాలోతు రావూజా,వూకంటి రవికుమార్, గౌరీ నాగేశ్వరరావు, నిమ్మల మధు, ముదిగొండ రాంబాబు డిష్,సోయం వీరస్వామి,దేవేందర్,కుంజా రాంమూర్తి, అమల,బుగ్గా వెంకట నర్సమ్మ,గోపగాని లక్ష్మీ నరసయ్య,బైరు ప్రసాద్,వర్షా శ్రీరాములు,శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలలో ఉత్సవాలకు ఆలయాలే ప్రతీకలు

- ఆధ్యాత్మిక కార్యక్రమాలతో ఐక్యత భావాలు పెంపొందిస్తాయి

- మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

కోదాడ,జనంసాక్షి:
శ్రీ వెంకటేశ్వర స్వామి అనుగ్రహం ప్రజలందరూ పొందాలని కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు.శుక్రవారం మోతే మండల పరిధిలోని నరసింహాపురం గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ శంకుస్థాపన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ వెంకటేశ్వర స్వామి అనుగ్రహంతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని అన్నారు.గ్రామ స్థాయిలో జరిగే ఆధ్యాత్మిక ఉత్సవాల్లో ప్రభుత్వం భాగస్వామ్య మై ప్రజలతో కలిసి పని చేయాలన్నారు.గ్రామాల్లో జరిగే వేడుకలు ఉత్సవాలకు ఆలయాలు ప్రతీక అన్నారు.చెడుపై మంచి సాధించిన విజయానికి ఆలయాలు తులమానికలు అన్నారు.ఆధ్యాత్మిక పరంగా జరిగే ఉత్సవాలకు తన వంతు సహకారం అన్ని వేళలా ఉంటుందన్నారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ను ఆలయ కమిటీ సభ్యులు,గ్రామస్తులు సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శీలం ఉమా సైదులు,గ్రామ పెద్దలు,బిఆర్ఎస్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.



# సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలి

## విద్యార్థులకు డ్రగ్స్,సైబర్ నేరాలపై అవగాహన

తుంగతుర్తి నవంబర్ 8 (జనం సాక్షి)
సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉన్నప్పుడే వారు చేసే మోసాల నుండి బయటపడవచ్చని తుంగతుర్తి సీఐ శ్రీను నాయక్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని గిరిజన గురుకుల పాఠశాల లో విద్యార్థులకు డ్రగ్స్ సైబర్ నేరాలపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి యువత విలాసాలకు అలవాటు పడడంతో పాటు డ్రగ్స్ కు బానిసై తమ జీవితాలను సర్వనాశనం చేసుకుంటున్నారని అన్నారు. యువత డ్రగ్స్ బారిన పడకుండా ఉండాలన్నారు . రోడ్డు ప్రమాదాలపై , సైబర్ నేరాలపై, గంజాయి డ్రగ్స్ మత్తు మందులు,గుట్కాపై పటిష్టంగా పోలీస్ శాఖ ప్రత్యేక నిఘా ఉంచి పనిచేస్తున్నామని తెలిపారు. సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దన్నారు బ్యాంక్ ఖాతా %యూవీ%కార్డ్ వివరాలు,%ఓూ% వివరాలు ఇతరులకు తెలుప వద్దన్నారు. మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు అని కోరినారు సైబర్ మోసాలపై1930 టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు. అలాగే రోడ్డు నియమ నిబంధనలు తెలుసుకోవాలని అతివేగం ప్రయాణించవద్దు అని అన్నారు మహిళలు వేధింపులకు గురైతే 100 నెంబర్ కు ఫిర్యాదు చేయాలన్నారు వ్యక్తిగత సమాచారం బ్యాంకు వివరాలు, ఏటీఎం పిన్ నెంబర్లు, సోషల్ మీడియాలో బహిర్గతం చేయొద్దన్నారు. వ్యక్తిగత ఫోటోలను %ఞూ% లుగా పెట్టుకోవద్దని చెప్పారు.మొబైల్ యాప్ లలో వచ్చేటువంటి అనవసరమైన బ్లూ లింకులను క్లిక్ చెయ్యొద్దు అని తెలిపారు. యువత చెడు వ్యసనాల బారిన పడొద్దు అన్నారు గంజాయి మత్తుమందులకు లిసంబంధించిన సమాచారం ఎవరికైనా తెలిస్తే తప్పకుండా పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని తెలియజేశారు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాన్ని నడపొద్దని ట్రాఫిక్ రూల్స్ ను అతిక్రమించొద్దు అని అన్నారు.అనంతరం పోలీసు కళబృందం వారు చక్కటి సాంస్కృతిక, పాటలతో ప్రజలకు అవగాహనలి కల్పించారు.





ఈ కార్యక్రమం నందు గిరిజన గురుకుల పాఠశాల మరియు కళాశాల ప్రిన్సిపల్ అరుణశ్రీ, పోలీస్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ గోపినాయక్, కానిస్టేబుల్ సైదులు, రాంబాబు కళాబృందం ఇంచార్జ్ యల్లయ్య, గోపయ్య, గురులింగం, క్రిష్ణ, నాగార్జున ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

# కేజీబీవీ లో మహిళా వంట మనిషి పోస్ట్‌కి దరఖాస్తులు ఆహ్వానం..

**బూర్గంపహాడ్ నవంబర్ 08 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం (కే జి బి వి) పాఠశాల లో వంట మనిషి (కుక్) పోస్టుకు ఆసక్తి ఉన్న మహిళ అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మండల విద్యాశాఖ అధికారి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తుకు అర్హతలు వయసు 18 సం. నుండి 45 సంవత్సరాలు లోపు వయసు కలిగి ఉండాలని, పెద్ద జన సమూహానికి వంట చేసిన అనుభవం, సెలక్షన్ చేసే ప్రక్రియలో వంట ప్రదర్శన చేయవలసి ఉంటుందని, దరఖాస్తు కు పదవ తరగతి సర్టిఫికెట్, ఆధార్ కార్డు గతపరిచి అందజేయాలని తెలిపారు. ఆసక్తికల అభ్యర్థులు 2024 నవంబర్ 13వ తేదీ సాయంత్రం ఐదు గంటల లోపు దరఖాస్తులను బూర్గంపహాడ్ మండల కేంద్రం ఎం ఈ ఓ కార్యాలయం నందు అందజేయాలని కోరారు.

# కులగణన సమగ్ర సర్వేను ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్





కల్లూరు నవంబర్08(జనం సాక్షి).
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక ,ఆర్థిక ,విద్య ,ఉపాధి రాజకీయ కుల గణన సమగ్ర సర్వేను కల్లూరు పంచాయతీ పరిధిలోని ఖాన్ ఖాన్ పేట గ్రామంలో సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టారాగమయి దయానంద్, స్థానిక తాసిల్దార్ పలువురు రెవెన్యూ సిబ్బందితో, పాటు స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి శుక్రవారం ప్రారంభించారు. సర్వే నిర్వహించే ఎన్యూమ రేటర్లు ప్రజల నుంచి పూర్తి సమాచారాన్ని సేకరించి ఎలాంటి తప్పులు లేకుండా ప్రొఫార్మా లో నమోదు చేయాలని సూచించారు. ప్రజలు సర్వే సిబ్బందికి సహకరించి పూర్తి సమాచారాన్ని తెలియపరచి సర్వేలో సంపూర్ణ వివరాలను నమోదు చేసుకోవాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ పులి సాంబశివుడు మార్కెట్ కమిటీ మహిళా చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పసుమర్తి చందర్రావు, గ్రామపంచాయతీ ఈవో నందిశెట్టి నాగేశ్వరరావు , ఆర్ ఐ , షేక్ అన్వర్ అంగనవాడి సిబ్బంది మేజర్ గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# కల్వ సుజాతను సన్మానించిన నల్గొండ జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకులు

చిట్యాల సెప్టెంబర్ 08(జనం సాక్షి)
ఆర్యవైశ్య కార్పొరేషన్ నూతన కార్యాలయము ప్రారంభోత్సవానికి విచ్చేసిన రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత ను నల్గొండ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు వనమా వెంకటేశ్వర్లు,జిల్లా అధ్యక్షురాలు పందిరి గీత లు ఆమెను కలిసి శాలువాతో సత్కరించి సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో అడిషనల్ జనరల్ సెక్రటరీ లక్ష్మీశెట్టి శ్రీనివాస్,జిల్లా కార్యదర్శి రంగా వెంకటేశ్వర్లు,జిల్లా నాయకులు గౌరీ శివకుమార్,జిల్లా మహిళా ఉపాధ్యక్షులు బుద్ధ విమల ఇమ్మడి కమల,వాసవి వనిత క్లబ్ చిట్యాల ప్రెసిడెంట్ హైమా అరుంధతి తదితరులు పాల్గొన్నారు.



# మానవత్వానికి ప్రతీకగా నిలిచిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం

భద్రాచలం నవంబర్ 8 (జనం సాక్షి):
దుమ్ముగూడెం వ్యవసాయ అధికారిగా పనిచేస్తున్న నవీన్ కుమార్ కి ఎటపాక సమీపంలో ఆక్సిడెంట్ జరిగి ప్రాణాపాయ స్థితిలో ఉండగా చర్ల పర్యటన ముగించుకొని ఇటుగా వస్తున్న భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు వెంటనే తన వాహనాన్ని ఆపి క్షతగాత్రులను తన సొంత వాహనంలో హాస్పిటల్ కు తరలించారు. ఈ విషయం సోషల్ మీడియాలో వైరల్ కావడంతో ప్రజలు వెంకట్రావు సేవా భావాన్ని కొనియాడారు.

# ముత్యాలమ్మను దర్శించుకున్న ఎమ్మెల్యే జారె



దమ్మపేట నవంబర్ 8 (జనంసాక్షి):
దమ్మపేట మండలం మందలపల్లి గ్రామ ప్రకాష్ నగర్ కాలనీలో ముత్యాలమ్మ తల్లి పునర్నిర్మాణ కార్యక్రమంలో కమిటీ సభ్యుల పిలుపుమేరకై అశ్వరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ పాల్గొని స్థానిక నాయకులతో కలిసి ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు. ముత్యాలమ్మ తల్లి దర్శనానికై భక్తులు వేలాదిగా తరలివచ్చినారు.అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఇంతకీ బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టిన ముత్యాలమ్మ తల్లి కమిటీ సభ్యులను పలువురు అభినందిస్తూ మునుముందు ఊరి కోసం మరిన్ని మంచి పనులు చేయాలని మనస్ఫూర్తిగా కోరారు.ఈ కార్యక్రమంలో ముత్యాలమ్మ తల్లి కమిటీ సభ్యులు,గ్రామ ప్రజలు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఇంతటి కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కమిటీ సభ్యులు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

# యూనియన్ అధ్యక్షునిగా మరికంటి అంబేద్కర్ ఏకగ్రీవ ఎన్నిక



సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):
గత కొంత కాలంగా పట్టణంలో ప్రైవేట్ వాహనాలు నడుపుకుంటూ జీవనం సాగిస్తున్న వారంతా శుక్రవారం ఒక అసోసియేషన్ ఏర్పడ్డారు.వారిలో సీనియరైనా మరికంటి అంబేద్కర్ ను తమ అసోసియేషన్ అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా అంబేద్కర్ మాట్లాడుతూ వాహనాల నిర్వాహకులకు ఏ సమస్య వచ్చినా అందుబాటులో ఉంటూ వారి సమస్యలు పరిష్కరిస్తానని కృషి చేస్తానని హామీ ఇచ్చారు.మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి, ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొప్పుల వేణారెడ్డి, పోతు భాస్కర్ ల ఆశీర్వాదంతో అసోసియేషన్ సభ్యులకు ఎల్లప్పుడూ అండగా ఉంటామన్నారు.మైకేల్ శ్రీనివాస్, ఏనుమాముల ప్రసాద్, పర్వతపు కోటాచారి ఎన్నికల అధికారులుగా వ్యవరించి నూతన కమిటీని ప్రకటించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు వెంకట్, కొండూరు వీరయ్య, పిల్ల సంతు, ఉదయ్ రెడ్డి, వేణు, యాసారపు సైదులు, కోదూరి శేఖర్, కటారి ఉదయ్, యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ నాయకుల అక్రమ అరెస్టులు, నిర్బంధాల పట్ల ఆగ్రహం

### రమావత్ రవీంద్ర కుమార్ బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు



దేవరకొండ, నవంబర్ 8(జనం సాక్షి): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మూసి పాదయాత్ర సందర్భంగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో అక్రమ అరెస్టులు, నిర్బంధాలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. శుక్రవారం దేవరకొండ పట్టణంలో ఆయన మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యేలు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, చిరుమర్తి లింగయ్య, భూపాల్ రెడ్డి సహా ఇతర బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను హౌస్ అరెస్టులు చేసినంత మాత్రాన మీ పాదయాత్రకు ప్రజల మద్దతు లభించదని తెలిపారు. ముఖ్యమంత్రి మూసీ పాదయాత్ర హంతకుడే సంతాప సభ పెట్టినట్లు ఉందని,మూసీ మురికి కూపంగా మారడానికి మీ 50 ఏళ్ల కాంగ్రెస్ పాలన కారణం కదా అని అన్నారు. రేవంత్ రెడ్డి పాదయాత్ర కాదు, పాప పరిహారయాత్ర చేసినా మీ కాంగ్రెస్ పార్టీ పాపం పోదని ,పేదల గూడు కూల్చింది ఒక దగ్గర, మీ పాదయాత్ర మరొక దగ్గర అని అన్నారు. హైదరాబాదులో ఇండ్లు కూల్చి, నల్లగొండలో పాదయాత్ర చేస్తారా అని ఆయన అన్నారు. మీ పాదయాత్రకు ప్రజల మద్దతే ఉండి ఉంటే, ఈ నిర్బంధాలు, అక్రమ అరెస్టులు ఎందుకు అని అన్నారు. మీ 11 నెలల పాలనే కాదు, మీ పాదయాత్ర కూడా నిర్బంధాల మధ్య కొనసాగుతుండడం దురదృష్టకరం అని అన్నారు. ప్రజా పాలనలో ముందస్తు అరెస్టులా అని హెద్దేవా చేశారు.కాంగ్రెస్ నిరంకుశ పాలనలో పోలీసులు సామాన్యుల స్వేచ్ఛను హరిస్తున్నారు అని తెలిపారు.అరెస్టులు, అక్రమ నిర్బంధాలు చేసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులను వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## పంచారామ క్షేత్రాలకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

### కార్తీక పౌర్ణమి సందర్భంగా అరుణాచలంకు ప్రత్యేక బస్సు

### సూర్యాపేట డీఎం సురేందర్



సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి): కార్తీక మాసం సందర్భంగా పంచారామ క్షేత్రాలకు ప్రత్యేక బస్సులను నడుపుతున్నట్లు టీఎస్ ఆర్టీసీ సూర్యాపేట డిపో మేనేజర్ సురేందర్ శుక్రవారం తెలిపారు. పంచారామాలు అమరావతి, భీమవరం, పాలకొల్లు, ద్రాక్షారామం, సామర్లకోట క్షేత్రాలను దర్శించుకునే విధంగా కార్తీక మాసంలో ప్రతి ఆదివారం రాత్రి 8 గంటలకు సూర్యాపేట కొత్త బస్టాండ్ నుండి బస్సులు బయలుదేరి సోమవారం ఐదు పుణ్య క్షేత్రాలను దర్శనం అనంతరం తిరిగి మంగళవారం ఉదయం 5 గంటలకు సూర్యాపేటకు చేరుకుంటాయన్నారు.ఈనెల 10, 17, 24వ తేదీలలో సూర్యాపేట నుంచి ప్రత్యేక బస్సులు బయలుదేరుతాయన్నారు.పంచారామాల దర్శనానికి సూపర్ డీలక్స్ బస్సులను అందుబాటులో ఉంచామన్నారు.ముందస్తు రిజర్వేషన్ సదుపాయం కూడా ఉందన్నారు. పెద్దలకు రూ.1800, పిల్లలకు రూ.900 చార్జీగా నిర్ణయించామన్నారు. అదే విధంగా ప్రతి నెల పౌర్ణమికి గిరి ప్రదక్షిణ చేసే విధంగా అరుణాచలం క్షేత్రానికి ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశామన్నారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా ఈనెల 15న అరుణాచల గిరి ప్రదక్షిణకు భక్తుల సౌకర్యార్థం సూపర్ లగ్జరీ బస్సును నడపనున్నట్లు తెలిపారు.అరుణాచలం దర్శనానికి ముందు కాణిపాకం, గోల్డెన్ టెంపుల్ దర్శించుకోవచ్చని తెలిపారు. భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బుకింగ్ కొరకు ఏకాంబరం సెల్ నెంబర్ 7382836177, వీరా సింగ్ సెల్ నెంబర్ 7382835445, గోవిందరాజులు సెల్ నెంబర్ 7382835305 సంప్రదించవచ్చని తెలిపారు.

# ప్రజల పక్షాన పోరాడేది కంమ్యూనిస్టులే

### సిపిఎం జిల్లా కార్యదర్శి యం. డి జహంగీర్






**రామన్నపేట, నవంబర్ 8 (జనంసాక్షి):** నికరంగా ప్రజల పక్షాన పోరాడే కమ్యూనిస్టులే అని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం డి జహంగీర్ తెలిపారు. శుక్రవారం పట్టణ కేంద్రంలోని ఎస్ఎల్ఎన్ఎస్ మినీ ఫంక్షన్ హాల్ లో సిపిఎం ఎనిమిదవ మండల మహాసభ ఘనంగా నిర్వహించారు. మహాసభల ప్రారంభ సూచికంగా పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు మేక అశోక్ రెడ్డి పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం అమర వీరులు సీతారాం ఏచూరి, పిట్టల శ్రీనివాస్ కు పూలమాలవేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో నిస్వార్థంగా, నిజాయితీగా ప్రజల పక్షాన పోరాడుతూ నిరంతర ఉద్యమాలు నిర్వహిస్తున్న పార్టీ సీపీఎం అని అన్నారు. కమ్యూనిస్టులు చట్టసభల్లో ఉన్నప్పుడు ప్రజల గొంతుకై నిలిచే వారిని పెట్టుబడిదారులు పార్లమెంటరీ వ్యవస్థలోకి వచ్చాక డబ్బులు ఉన్నవారు మాత్రమే చట్టసభల్లోకి వెలుతున్నారు. పేదల గొంతు వినిపించేవారు కరువయ్యారన్నారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రజల పట్ల చిత్తశుద్ధిగా వివరించడం లేదని మతం పేరుతో వైశాల్యాలు సృష్టిస్తూ రాజ్యాంగాన్ని మార్చే కుట్ర చేస్తుందని అన్నారు. దేశ సంపదను దోచుకుంటున్న శత కోటీశ్వరులకు లక్షల కోట్లు రాయితీలి స్తుందన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు పెంచి పేదలపై పెను భారం మోపుతున్నారు. రైతు, కార్మిక వ్యతిరేక చట్టాలు తెస్తూ కారోరేట్లకు ఊడిగం చేస్తుందన్నారు.రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన కాంగ్రెస్ సర్కారు ఆరు గ్యారంటీల అమలు చేయక కాలయాపన చేస్తూండన్నారు.ఇందిరమ్మ ఇండ్ల పంపిణీలో రాజకీయ జోక్యం లేకుండా అర్హులైన పేదలందరికి అందివ్వాలని అన్నారు. రామన్నపేటలో కాలుష్య ఆదాని సిమెంట్ పరిశ్రమకు వ్యతిరేకంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. రామన్నపేట మండల వ్యాప్తంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సీపీఎం సంఘటిత ఉద్యమాలు నిర్వహిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేక అశోక్ రెడ్డి, కల్లూరి మల్లేశం,జిల్లా కమిటీ సభ్యులు జల్లెల పెంటయ్య,వనం ఉపేందర్, ఎస్.ఎఫ్.ఐ కేంద్ర కమిటీ సభ్యురాలు మెడబోయిన మమత,మండల కార్యదర్శివర్గ సభ్యులు కూరెళ్ళ నర్సింహా చారి, బలగూరి అంజయ్య,బోయిని ఆనంద్, మీర్ ఖాజా అలీ,మండల కమిటీ సభ్యులు జంపాల అండాలు, మామిడి వెంకట్ రెడ్డి,కందుల హనుమంతు,కల్లూరి నగేష్,గన్నేబోయిన విజయ భాస్కర్,బావాండ్లపల్లి బాలరాజు,నాగటి ఉపేందర్, వేముల సైదులు,రషీద్,గణేష్,గొరిగె సోములు, గంటపాక శివ కుమార్,గోగు మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.




## న్యాయ సేవాధికార సంస్థ సేవలను వినియోగించుకోండి

జనం సాక్షి ప్రతినిధి, కొత్తగూడెం (నవంబర్ 8) న్యాయ సేవాధికార సంస్థ సేవలను వినియోగించుకోవాలని సెక్రటరీ జి.భానుమతి సూచించారు. జాతీయ న్యాయ సేవాధికార దినోత్సవం సందర్భంగా శుక్రవారం కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయం జూలూరుపాడు లో ఏర్పాటు చేసిన న్యాయ చైతన్య కార్యక్రమం లో న్యాయమూర్తి ముఖ్య అతిథిగ పాల్గొని ప్రసంగించారు. సమాజంలో పేద, బడుగు బలహీన వర్గాలకు ఉచిత న్యాయ సేవలను అందించేందుకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థను వినియోగించుకోవాలని సూచించారు.లీగల్ సర్వీసేస్ అథారిటీ యాక్ట్ 1987 ప్రకారం ప్రతి సంవత్సరం నవంబర్ 9న జాతీయ న్యాయ సేవాధికార సంస్థ దినోత్సవంను జరుపుకోవడం జరుగుతుందనీ వివరించారు. .కార్యక్రమం అనంతరం న్యాయమూర్తి హాస్టల్ ను తనిఖీ నిర్వహించారు. కిచెన్ రూమ్, స్టోర్ రూమ్ ను పరిశీలించారు. విద్యార్థులకు పౌష్టికాహారం, నాణ్యమైన విద్యను అందించాలని కోరారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పి.నిరంజన్ రావు, జూలూరుపాడు సిఐ ఇంద్రసేనారెడ్డి, న్యాయవాది తెల్లబోయిన రమేష్, ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## బాలాజీ నగర్ లో విద్యుత్ లైట్ పునరుద్ధరణ

### జనం సాక్షి కథనానికి స్పందించిన సిబ్బంది



సుజాతనగర్ (నవంబర్ 8) జనంసాక్షి : మండల పరిధి లోని బాలాజీ నగర్ వెంచర్ లో విద్యుత్ స్తంభాలు వెలగటం లేదని రోడ్డుకీ ఇరువైపులా ఉన్న చెట్ల పొదలని తొలగించాలనీ జనం సాక్షి ప్రత్యేక కథనం ప్రచురించిన సంగతి తెలిసిందే. శుక్రవారం ఆ శాఖ సిబ్బంది స్పందించి సుజాతనగర్ గ్రామ పంచాయతీ సెక్రటరీ చెన్నకేశవ నేతృత్వంలో పునరుద్ధరించారు. పక్కనే ఉన్న చెత్త చెదారం తొలగించారు. దీంతో బాలాజీ నగర్ కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యని వెలుగులోకి తీసుకు వచ్చిన జనం సాక్షి ప్రతినిధినీ అభినందించారు...



## నిరంతర కృషి, నిజాయితీలే కొలమానాలుగా పదోన్నతులు

### ఉపకులపతి ఆచార్య కాజా అల్తాఫ్ హుస్సేన్

నల్గొండ, నవంబర్ 08(జనంసాక్షి) ఉప కులపతి ఖాజా అల్తాఫ్ హుస్సేన్ ఆదేశానుసారం డీన్. సి డి సి మరియు ఆడిట్ సెల్ డైరెక్టర్ గాడా. వై ప్రశాంతి ని నియమిస్తూ రిజిస్ట్రార్ ఆచార్య అలువాల రవి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఉపకులపతి మాట్లాడుతూ నిరంతరంగా శ్రమించి నిజాయితీగా సంస్థ ఉన్నతికి సేవలు అందించే వారికి ప్రోత్సాహకం ఉంటుందన్నారు. ప్లేసెమెంట్ సెల్ డైరెక్టరగా సూపరిచితురాలైన డా వై ప్రశంతి రసాయన శాస్త్ర విభాగంలో 2012 నుండి సహాయ ఆచార్యులుగా సేవలుందిస్తున్నారు. డీన్ సిడీసీగా మరియు ఆడిట్ సెల్ డైరెక్టర్ గా ఎంజీయూ పరిధిలోని కళాశాలల అకడమిక్ క్యాలెండర్లు, ఆల్మనాక్ రూపకల్పనలు నిర్వహణ పర్యవేక్షణ చేయనున్నారు. గతంలో విభాగ అధిపతిగా, ఆడిట్ సెల్ అసిస్టెంట్ డైరెక్టర్ గా, సి డి సి కోఆర్డినేటర్ గా, వివిధ కళాశాలల గవర్నింగ్ బాడీ మెంబర్ గా, సెలక్షన్ కమిటీ మెంబర్ గా సేవలందించారు. డా వై ప్రశాంతి రసాయన శాస్త్రంలో పిహెచ్డి మరియు పోస్ట్ డాక్టరేట్ తో పాటు ఒక యుజిసి మైనర్, 2 అంతర్జాతీయ ప్రాజెక్టు, 10 జాతీయ సమినార్లు, 5 ఫ్ డి పి లు నిర్వహణ, 49 పరిశోధనా పత్రాలు, 4 పేటెంట్లు కలిగి ఉండి, తెలంగాణ అకాడమీ ఆఫ్ సైన్సెస్ లో కీలక సభ్యురాలుగా సేవలందిస్తున్నారు. తమ సహాధ్యాపకురాలికి ప్రతిష్టాత్మకమైన బాధ్యతలు అప్పగించడం పట్ల అధ్యాపకులు విద్యార్థులు అభినందనలు తెలిపారు.

# న్యాయ వ్యవస్థ పట్ల ప్రజల్లో ప్రగాఢ విశ్వాసం

## ● జూనియర్ సివిల్ జడ్జి మారుతీ ప్రసాద్




హుజూర్ నగర్, నవంబర్ 08 (జనంసాక్షి): ప్రజాస్వామ్య వ్యవస్థలో న్యాయవ్యవస్థ పట్ల ప్రజలు ప్రగాడ విశ్వాసాన్ని కలిగి ఉన్నారని అది తమకు గర్వకారణమని జూనియర్ సివిల్ జడ్జి మారుతీ ప్రసాద్ పేర్కొన్నారు. న్యాయ సేవా దినోత్సవం సందర్భంగా శుక్రవారం స్థానిక న్యాయస్థానంలో జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులో కక్షిదారులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. రాజ్యాంగబద్ధ ప్రజాస్వామ్య రాజ్యపాలన కొరకు శాసన నిర్మాణ శాఖ, కార్యనిర్వాహక శాఖ, న్యాయ శాఖ విభాగాలను ఏర్పరిచారనీ అందులో భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 50 ప్రకారంగా న్యాయశాఖకు స్వయం ప్రతిపత్తిని కల్పించాలని ఆయన వివరించారు. తద్వారా న్యాయశాఖ ఏ ప్రభుత్వానికి అనుబంధంగా పనిచేయవలసిన అవసరం లేకుండా పోయిందన్నారు. శాసన నిర్మాణ శాఖ రూపొందించే చట్టాలను, వాటిని అమలుపరిచే కార్యనిర్వాహక శాఖ విధులను న్యాయశాఖ పర్యవేక్షించి అట్టి చట్టం రాజ్యాంగబద్ధంగా ఉన్నదా లేదా అని నిర్ధారిస్తుందన్నారు. దేశంలోని పౌరుల ప్రాథమిక హక్కులకు భంగం వాటిలినట్లయితే ఆర్టికల్ 226 ప్రకారం ప్రాథమిక హక్కుల పరిరక్షణ కొరకు ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేసుకునే వెసులుబాటు ఉందన్నారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 39 ప్రకారం నిరుపేద నిందితులకు ఉచిత న్యాయ సహాయాన్ని అందించడం జరుగుతుందని, ఆర్టికల్ 29 ప్రకారం ప్రాథమిక హక్కులలో భాగంగా పౌరులకు సత్వర న్యాయం అందించవలసిన ఉన్నదని ఆయన వివరించారు. ఒక ప్రక్క రోజురోజుకు దేశవ్యాప్తంగా వివిధ న్యాయస్థానాలలో అధిక సంఖ్యలో కేసులు నమోదవుతూ ఉండటం, మరొక ప్రక్క అందుకు అనుగుణంగా అతి స్వల్ప సంఖ్యలో కేసులు పరిష్కరించబడటం వల్ల న్యాయస్థానాలపై పెను వత్తిడి ఏర్పడి పెండింగ్ కేసుల భారం రోజురోజుకు పెరిగిపోతుండటం ఆందోళన కలిగిస్తుందన్నారు. పెండింగ్ కేసుల పరిష్కారానికి లోక్ అదాలత్ ను ఆశ్రయించి ఉచిత సత్వర న్యాయాన్ని పొందవలసిందిగా కక్షిదారులకు సూచించారు. అనంతరం న్యాయమూర్తి, న్యాయవాదులు, పోలీస్, రెవెన్యూ, న్యాయశాఖ, న్యాయ సేవా సంస్థ శాఖ, కక్షిదారులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యదర్శి జక్కుల వీరయ్య, న్యాయవాదులు కాల్వ శ్రీనివాసరావు, కుక్కడపు బాలకృష్ణ, ఎంఎస్ రాఘవరావు, వీజీకే మూర్తి, సైదులు, నాగార్జున, నరేష్, రామ లక్ష్మారెడ్డి, మీసాల అంజయ్య, నారాయణరెడ్డి, సంధ్య, చక్రాల వెంకటేశ్వర్లు, జుట్టుకొండ సత్యనారాయణ, ఉదారి యాదగిరి, రమణారెడ్డి, పాలేటి శ్రీనివాసరావు, సైదా హుస్సేన్, ఏజీపీ నట్టే సత్యనారాయణ, హుజూర్ నగర్ ఎస్సై ముత్తయ్య, మండల న్యాయ సేవా సంస్థ సిబ్బంది శ్యాం కుమార్, సుశీల, న్యాయశాఖ సిబ్బంది, పారా లీగల్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాల బలోపేతంకు దాతలు ముందుకు రావాలి

- విద్యార్థులకు ఐడి కార్డు, టై, బెల్ట్ పంపిణీ
- మండల విద్యాధికారి భూక్యా సైదా నాయక్

హుజూర్ నగర్ రూరల్ నవంబర్ 08 (జనంసాక్షి): ప్రభుత్వ పాఠశాల బలోపేతంకు దాతలు ముందుకు రావాలనీ మండల విద్యాధికారి భూక్యా సైదా నాయక్ అన్నారు. శుక్రవారం లక్కవరం ప్రభుత్వ పాఠశాల నందు ఆశీర్వాద్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు ఐడి కార్డు, టై,బెల్ట్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి భూక్యా సైదా నాయక్ మాట్లాడుతూ ట్రస్ట్ ఫౌండర్ అరివేనుల లెనిన్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పెనుగొండ శ్రీనివాస్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ బట్టు ఉమ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బిల్లా రామనాథం, ఉపాధ్యాయులు నాగశ్రీ, సుధాకర్, అశోక్ కుమార్, సుజాత, సైదులు, శ్రీనివాసరెడ్డి, గీత తదితరులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం

మాడ్గులపల్లి,నవంబర్ 8 (జనంసాక్షి):
ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం ఆపదలో ఉన్న పేదలకు వరం లాంటిదని సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గుడ్రెడ్డి. నాగిరెడ్డి,కల్లూరి.వెంకట్ రెడ్డి లు అన్నారు.మాడ్గులపల్లి మండలం లోని తోపుచర్ల, ఇస్కబావిగూడెం ,గ్రామపంచాయతీలకు చెందిన ఏరెడ్ల.వెంకట్ రెడ్డి, వల్లపుదాసు.బిక్షం, తంగేళ్ల.చంద్రకళ, ఇటీవల అనారోగ్యానికి గురై ప్రైవేటు ఆసుపత్రులలో చికిత్స పొంది స్థానికనాయకుల సహాయంతో ముఖ్యమంత్రి సహాయ నిధికి అర్థిక సహాయం కోసం దరఖాస్తు చేసుకున్నారు. మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల.లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ సహకారంతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన రూ. 80 వేల విలువ గల చెక్కులను శుక్రవారం స్థానిక నాయకులతో కలిసి లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో తోపుచర్ల మాజీ సర్పంచ్ మంగ.యాదగిరి,కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు గమిని.నిరంజన్, మంచికంటి. నాగిరెడ్డి, నాయకులు నాయకులు కట్టా.శ్రీనివాస్ రెడ్డి, బైరెడ్డి.సైదిరెడ్డి,వేముల రమేష్, వల్లపుదాసు.జనార్ధన్, యేసు,కోటయ్య, అశోక్, సందీప్, ఏరెడ్ల. జాన్ రెడ్డి, మంచికంటి. జగన్ రెడ్డి, శేఖర్ రెడ్డి,పుట్ట.రాజయ్య మడ్డి.సుధాకర్, కల్లూరి. పద్మారెడ్డి, తంగేళ్ల.సంజీవరెడ్డి,సురేందర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.



# అంగన్వాడీకేంద్రాన్ని సందర్శించిన సీడీపీఓ చంద్రకళ

వేములపల్లి,నవంబర్ 8 (జనంసాక్షి):
వేములపల్లిమండలంశెట్టిపాలెం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని శుక్రవారం ఐసిడిఎస్ దామరచర్ల ప్రాజెక్టు సిడిపిఓ చంద్రకళ సందర్శించారు.ఈసందర్భంగా ఆమె రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రా లలోచిన్నారులకుపోషకాహారలోపాలుతలెత్తకుండా ఉండేందుకు బాల ామృతం అందిస్తున్నట్లు తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. చిన్నారులకు బాల్యంనుంచేసరైనఎదుగుదలఉండేలాప్రత్యేకచొరవచూపాలన్నారు.గర్భిణీ ,బాలింతలకు రక్త హీనత లేకుండాతీసుకోవాల్సిన జాగ్రత్తలను వివ రించి గర్భిణీలు పౌష్టికాహారంతో పాటు నెలసరి ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని, తక్కువ బరువు ఉన్న పిల్లల ఎత్తు, బరువు లను స్వయంగా పరిశీలించారు. అంగన్వాడికేంద్రానికి సరఫరా చేసే గ్రుడ్లనాణ్యత, పరిమాణంను ఆమె పరిశీలించారు.ఈ కార్యక్రమంలో వేములపల్లి సెక్టర్ సూపర్వైజర్ పరిమి రజిని, అంగన్వాడి టీచర్లు, ఆయా,తోపాటు గర్భిణీలు,బాలింతలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# వినూత్న ఆలోచనలకు ప్రోత్సాహకం

## ఉపకులపతి ఆచార్య కాజా అల్తాఫ్ హుస్సేన్



**నల్గొండ, నవంబర్ 08(జనంసాక్షి)**
మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ఎంఎస్ఎన్ లేబరేటరీస్ సమర్పించిన ఎం జి యు 'బిజినెస్ చైర్" ఆధ్వర్యంలో మన్నే అచ్చిరెడ్డి మెమోరియల్ లెక్చర్ " ఉల్లి సాగులో బయో ఉత్పత్తులు "అంశంపై ఉస్మానియా విశ్వవిద్యాలయం పూర్వ ఆచార్యులు ఉడెం దశవంత రెడ్డి ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉపకులపతి ఆచార్య కాజా అల్తాఫ్ హుస్సేన్ విచ్చేసి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ దర్శినికత నిరంతర పరిశ్రమతో ఎదిగిన వ్యక్తుల సంస్థల విజయ గాథలు నుండి ప్రతి విద్యార్థి స్ఫూర్తి పొందాలన్నారు. విశ్వవిద్యాలయంలోని సదుపాయాలను సద్వినియోగపరచుకొని వినూత్న ఆలోచనలతో వచ్చే ప్రతి విద్యార్థిని తప్పక ప్రోత్సహిస్తామన్నారు. అనంతరం ముఖ్య అతిథి దశవంత రెడ్డి మాట్లాడుతూ ఉల్లి సాగులో బయో ఉత్పత్తులు మరియు జెనిటిక్ ఇంజనీరింగ్ ద్వారా అధిక ఉత్పత్తులతో పాటు యాంటీ క్యాన్సర్, యాంటీ ఏజింగ్, రక్తశుద్ధి కి ఉపకరించే విధానాన్ని వివరించారు. ఎం ఎస్ ఎన్ బిజినెస్ చైర్ బాధ్యులు ఆచార్య వసంత అధ్యక్షతన జరిగిన సమావేశానికి , రసాయన శాస్త్ర విభాగ అధిపతి డా రూప, కన్వీనర్ డా ప్రశాంతి, కళాశాల ప్రిన్సిపాల్ డా ప్రేమ్సాగర్, అధ్యాపకులు మరియు ఇతర విభాగాల విద్యార్థులు పాల్గొన్నారు.

# సహస్ర మెడికల్ జనరల్ స్టోర్ ప్రారంభోత్సవం

**గుర్రంపోడు మండలం నవంబర్ 8 (జనంసాక్షి)**
ఈరోజు గుర్రంపోడు మండలం టౌన్ లో సహస్ర మెడికల్ జనరల్ స్టోర్ ప్రారంభోత్సవం సందర్భంగా గుర్రంపూడ్ జడ్పిటిసి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేదల పెన్నిధి గాలి రవికుమార్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ



ఎంపీపీ చలమల్ల జగదీశ్వర్ రెడ్డి కాంగ్రెస్ మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సుదిని జగదీశ్వర్ రెడ్డి మీ. బీసీ రాజ్యాధికార సమితి జిల్లా అధ్యక్షులు కర్నాటి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# గోల్డ్ మెడల్ సాధించిన సంజయ్ కు అభినందనలు

హుజూర్ నగర్, నవంబర్ 8 (జనంసాక్షి):
బాడీ బిల్డింగ్ పోటీలలో గోల్డ్ మెడల్ సాధించిన జీవానంద్ రాజ్ సంజయ్ కు, కాంగ్రెస్ పార్టీ నాయకులు సులువ చంద్రశేఖర్, ఎడ్ల విజయ్ లు శుక్రవారం అభినందనలు తెలిపారు. హుజూర్ నగర్ పట్టణంలోని సీతారాంనగర్ 25వార్డ్ కు చెందిన జీవానంద్ రాజ్ సంజయ్ కు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విజయనగరంలో ఆంధ్ర బాడీ బిల్డింగ్ పోటీలలో గోల్డ్ మెడల్ సాధించడం గొప్ప విషయం అన్నారు. సీతారాం నగర్ కనకదుర్గమ్మ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గోల్డ్ మెడల్ సాధించిన జీవానంద్ రాజ్ సంజయ్ ను పూలమాలలతో , శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాడీ బిల్డింగ్ పోటీ లలో రాజ్ సంజయ్ పాల్గొని గోల్డ్ మెడల్ సాధించడం అభినందనీయమన్నారు. ప్రస్తుతం యువత చెడు దారులు పట్టకుండా చిన్న వయసులోనే ఇటువంటి ఉన్నత లక్ష్యాలను పెట్టుకొని కష్టపడితే మంచి ఫలితాలు వస్తాయని, యువత కష్టపడే తత్వాన్ని అలవాటు చేసుకుంటే జీవితంలో ఏదైనా సాధించవచ్చు అని వారు ఆకాంక్షించారు.



ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఒర్స్ వెంకన్న, తోట ఉపేందర్, వెన్నం శ్రీను, వెన్నం నరసింహ రావు, దార నరసింహ రావు, దగ్గుపాటి రమేష్, ములకలపల్లి రాము, నిస్సార్, కటారి లింగ రాజు, దార రమేష్, షేక్ జాకీర్, జీవానంద్ రాజు కుమార్, ములకలపల్లి కొండల్, అశోక్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.



## పశువుల ఆరోగ్య శిబిరాలను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలి

పెన్ పహాడ్ నవంబర్ 08 (జనం సాక్షి) : జిల్లా పశు సంవర్ధక శాఖ సహకారం తో ఉచితంగా నిర్వహిస్తున్న పశు గర్భకోశ వ్యాధి చికిత్స శిబిరాలను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ శ్రీనివాస రావు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని లింగాల గ్రామంలో ఏర్పాటు చేసిన ఉచిత పశు వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ శిబిరంలో 25ఎదకు రాని,25 ఎదకు వచ్చి గర్భం దాల్చని పశువులని నిపుణులు అయినా పశు వైద్యులచే పరీక్షించి చికిత్స చేయడం జరిగిందని, అలాగే 135 పశువులన్నిటికీ గాలి కుంటూ నివారణ టీకాలు వేయటం జరిగిందని మండల పశు వైద్యాధికారి అనంతుల వెంకన్న తెలిపారు. అనంతారం గ్రామ పశు వైద్యాదికారి డాక్టర్ ఎర్రం శెట్టి కిరణ్ కుమార్, గడ్డిపల్లి పశు వైద్యాదికారిణి జయసుధ,పొనుగోడు పశువైద్యాధికారి శ్రీకాంత్, గోపాలమిత్రలు మహబూబ్ అలీ,నగేష్, వెంకన్న,సైదులు తదితరులు పాల్గొన్నారు...

## భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ అల్ ఇండియా మహాసభ కరపత్రాల విడుదల పరుశురాం



కొండమల్లేపల్లి, నవంబర్ 8 ( జనంసాక్షి ) :
భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ ఆల్ ఇండియా మహాసభల కరపత్రాలను యుఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి కలమూరి పరుశురాం శుక్రవారం మండల కేంద్రంలోని శ్రీక్రాంతి డిగ్రీ, జూనియర్ కళాశాలలో విద్యార్థులతో కలిసి కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో సమావేశమై అయన మాట్లాడుతూ భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ యుఎస్ఎఫ్ఐ మొట్టమొదటి అఖిల భారత మహాసభలు 2024 డిసెంబర్ 14, 15 తేదీలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విజయవాడ కేంద్రంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. దేశంలో కొఠారి కమిషన్ ప్రకారం నిధులు కేటాయించాలని ఉన్న కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అధికారంలో వచ్చినప్పటినుండి విద్యను పూర్తిగా మతోన్మాద భావజాలంలోకి తీసుకుపోయే విధంగా నిర్ణయాలు చేస్తుందని విమర్శించారు. విద్యారంగంలో పాలక ప్రభుత్వాలు తీసుకొస్తున్న విధానాలపై మరిన్ని ఉద్యమాలు పోరాటాలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. భవిష్యత్ లోజరగబోయే జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యుఎస్ఎఫ్ఐ దేవరకొండ పట్టణ అధ్యక్షులు మహ్మద్ సౌభాన్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ కార్మికులు ఎఐటియుసిలో చేరికలు

### యునియన్ కండువాలు కప్పి ఆహ్వానించిన నాయకులు

ఇల్లందు నవంబర్08 జనం సాక్షి:
సంఘటిత అసంఘటిత కార్మికుల పక్షాన ఎఐటియుసి చేస్తున్న పోరాటాలకు ఆకర్షితులై ఇల్లందు సెగ్మెంట్ మిషన్ భగీరథ కార్మికులు సుమారు 60 మంది ఎఐటియుసి లో చేరినారు వారికి సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కె సారయ్య, ఎఐటియుసి జిల్లా కార్యదర్శి దేవరకొండ శంకర్, బ్రాంచ్ కార్యదర్శి యండి నజీర్ అహ్మద్, పట్టణ కార్యదర్శి బందం నాగయ్య, ఆర్గనైజింగ్ కార్యదర్శి కొరిమి సుందర్ లు యునియన్ కండువాలు కప్పి వారిని ఆహ్వానించినారు ఈ సందర్భంగా కె సారయ్య మాట్లాడుతూ ఎఐటియుసిలో చెరిన వారందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు మిషన్ భగీరథ కార్మికుల సమస్యలపై ప్రతిపక్ష పోరాటాలకు సిద్ధంగా ఉన్నామని కార్మికుల సమస్యలు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని హామిఇచ్చారు ఎఐటియుసి నిరంతరం కార్మికుల పక్షం అని 105 సంవత్సరాలుగా అనేక హక్కులు సాదించిందని అన్నారు జిల్లా వ్యాప్తంగా ఉన్న మిషన్ భగీరథ కార్మికులు ఏకం కావాలని తమ సమస్యలపై పోరాటం చేస్తున్న ఎఐటియుసి పక్షాణ నిలవాలని వారు పిలుపు ఇచ్చారు ఈమేరకు యునియన్ లో చేరిన కార్మికులు వారి సమస్యలను నాయకుల దృష్టికి తీసుకెళ్లారు వాటిని పరిష్కరించడాని ఎంతటి పోరాటానికైన సిద్ధం అని ఆయన అన్నారు ఈసందర్భంగా మామిడి శ్రీనివాస్, అజయ్ రెడ్డి, చింతా అజయ్, ఏట్టి ప్రశాంత్, ఎస్డీ ఖాజా, వేంకన్న, ఎం సురేష్, బి సుమన్, శేఖర్, ఈర్ల శ్రీనివాస్, తదితరులు యునియన్లొ చెరినారు ఈకార్యక్రమంలో నెల్లి కొమరయ్య, విజయ్ కుమార్, షెక్ వలి, కొత్తపల్లి సాంబమూర్తి,శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.






# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్

### ముగ్గురు అధికారులు సస్పెండ్

గుర్రంపోడు (జనంసాక్షి):
గుర్రంపోడు మండలం కొప్పల్ గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం నాడు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అకస్మాకంగా తనిఖీ చేశారు. పీఏసీఎస్ సెంటర్లో రికార్డులను పరిశీలించిన కలెక్టర్ అవకతవకలకు పాల్పడడంతో సెంటర్ ఇంచార్జి ఏవో రామాంజనేయులు, సీఈ సాయికుమార్, సెంటర్ ఇంచార్జి ధర్మయ్య లను కలెక్టర్ సస్పెండ్ చేశారు.

## సిపిఎం పార్టీ మర్రిగూడ మండల 8వ మహాసభలు

రెండోసారి మండల కార్యదర్శిగా ఎన్నికైన ఏర్పుల యాదయ్య

ఎర్రజెండా అండగా ప్రజా పక్షాన నిరంతర పోరాటం

మర్రిగూడ మండల సిపిఎం కార్యదర్శి ఏర్పుల యాదయ్య



మర్రిగూడ, నవంబర్ 8,(జనంసాక్షి):
సిపిఎం పార్టీ మర్రిగూడ మండల 8వ మహాసభలలో మర్రిగూడ మండల సిపిఎం కార్యదర్శిగా రెండోసారి ఏకగ్రీవంగా ఏర్పుల యాదయ్య ఎన్నికయ్యారు, 7 మంది కమిటీ సభ్యులుగా నీలకంఠం రాములు, కొట్టం యాదయ్య, చెల్లం ముత్యాలు, దామెర లక్ష్మి, గడగోటి వెంకన్న, మైల సత్తయ్యలను ఎన్నుకోవడం జరిగింది, ఈ సందర్భంగా ఏర్పుల యాదయ్య మాట్లాడుతూ పేద ప్రజల సమస్యల కోసం ఇండ్లు, ఇండ్ల స్థలాలు ,పెన్షన్స్, రేషన్ కార్డులు, మండలంలో ఉన్నటువంటి వివిధ ప్రజా సమస్యలపై పోరాటం చేస్తానని పేద ప్రజలు లబ్ది పొందే వరకు పోరాటాలు చేస్తామని కార్మిక కర్షకుల కోసం ఎర్రజెండా అండగా ఉంటుందని ప్రజా పక్షాన నిరంతర పోరాటం చేస్తామని అన్నారు.

## అరెస్టులతో ఉద్యమాల్ని ఆపలేరు

### సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి మాయ కృష్ణ



**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో నవంబర్ 8 (జనంసాక్షి) :**
అరెస్టుతో ఉద్యమాన్ని ఆపలేరని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి మాయ కృష్ణ అన్నారు. మూసీ ప్రక్షాళన చేయడానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వలిగొండ సంగెం భీమలింగం మూసిని పరిశీలించడానికి వస్తున్న సందర్భంగా ప్రతిపక్ష నాయకుని కార్మికుల నాయకులని ముందస్తూ అరెస్టు చేయడం పిరికిపంద చర్య అన్నారు. గ్రామపంచాయతీ, మున్సిపల్, ఆశ, అంగన్వాడి కాంటాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి సంవత్సరం అవుతున్న వాళ్ల సమస్యలను పరిష్కరించకుండా ముందస్తు అరెస్టు చేయడం అన్యాయమని ఆయన అన్నారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు దాసరి పాండు, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఏవి కిరణ్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు చింతల శివ, రాజేష్ అరెస్ట్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యవర్గ సభ్యులు వనం రాజు, బందెల ఎల్లయ్య పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికుల పెండింగ్ క్లైయిమ్స్‌ను

# వెంటనే పరిష్కరించాలి

### యూనియన్ రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ లక్ష్మీనారాయణ




నల్గొండటౌన్,నవంబర్ 08(జనంసాక్షి):
భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు ద్వారా అమలవుతున్న సంక్షేమ పథకాల పెండింగ్ క్లైయిమ్స్ ను వెంటనే పరిష్కరించాలని, వెల్ఫేర్ బోర్డు సైట్ ను వెంటనే పునరుద్ధరించి కార్మికుల సంక్షేమ పథకాలు అమలు చేయాలని తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు) రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నల్గొండ డిప్యూటీ లేబర్ కమిషనర్ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం నల్గొండ ఏఎల్ఓ కు వినతిపత్రం అందజేశారు. ఈ ధర్నాకు ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో భవన నిర్మాణ కార్మికుల పోరాట ఫలితంగా సాధించుకున్న వెల్ఫేర్ బోర్డు చట్టం నిర్వీర్యానికి రాష్ట్ర ప్రభుత్వం కుట్ర చేస్తుందని ఆరోపించారు. వెల్ఫేర్ బోర్డు ద్వారా అమలవుతున్న సంక్షేమ పథకాలను భీమా కంపెనీలకు అప్పజెప్పితే పోరాటం తప్పదని హెచ్చరించారు.కార్మికుల పెండింగ్ క్లైయిమ్స్ ను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఏ ఎల్ ఓ, ఏ సి ఎల్, డీసీఎల్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కోరారు. సంక్షేమ బోర్డు లో ఉన్న 5 వేల రూపాయల నిధులను కార్మికుల సంక్షేమానికి ఖర్చు చేయకుండా వైద్య పరీక్షలు ట్రైనింగ్ ల పేరుతో దుబార చేస్తున్నారని ఇది ఆపకపోతే కార్మికుల సమీకరించి పెద్ద ఎత్తున పోరాడుతామని అన్నారు.బోర్డులో వేల కోట్ల రూపాయల నిధులు ఉన్న కార్మికులకు ఇస్తున్న నష్ట పరిహారాలను పెంచడంలో అధికారులు సహిత తల్లి ప్రేమ ప్రదర్శిస్తున్నారని విమర్శించారు. కార్మికుల అడ్డా ప్రదేశాలలో మంచినీళ్లు మరుగుదొడ్లు నీడ షెడ్లు వేయాలని కోరారు. బోర్డు సైట్ రాని కారణంగా ల్యాబ్ సైడ్ నా కార్డులను వెంటనే రెనాల్ట్ చేయాలని కోరారు. వెల్ఫేర్ బోర్డు అడ్వైజరీ కమిటీని కార్మిక సంఘాల ప్రతినిధులతో వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.కార్మికుల అమలు చేస్తున్న నష్టపరిహారం రెట్టింపు చేయాలని కోరారు. కార్మికులు బోర్డులో రిజిస్టర్ అయ్యేటప్పుడు జరిగే చిన్న చిన్న పొరపాటులను కూడా బోర్డు కొచ్చి సరి చేసుకోవాలని చెప్పడం కార్మికుల సమయాన్ని వృధా చేయడమేనని ఆ అధికారాన్ని ఎ ఎల్ వో లకు ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు కంచి కేశవులు, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య,యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శిలు అద్దంకి నరసింహ,సలువోజు సైదాచారి జిల్లా నాయకులు సాగర్ల మల్లయ్య, కత్తుల శంకర్, దుర్గారావు, వెంకట్రావు, బొంగరాల అంజయ్య, ప్రభుచారి తదితరులు పాల్గొన్నారు.

## ట్రాన్స్ఫార్మర్ చుట్టూ ఉన్న పిచ్చి మొక్కలను తొలగించిన విద్యుత్ అధికారులు


మొక్కలు తొలగించక ముందు

**పి.ఏ.పల్లి నవంబర్ ,8(జనంసాక్షి)**
ఈ నెల 5 తేదీన జనంసాక్షి యందు పూర్తిగా "పిచ్చి మొక్కలతో నిండిన ట్రాన్స్ఫార్మర్ "అనే కథనానికి విద్యుత్ అధికారులు స్పందించారు.పి.ఏ.పల్లి మండల కేంద్రంలో స్థానిక ఎస్సీ కాలనీ యందు ట్రాన్స్ఫార్మర్ చుట్టూ ఉన్న పిచ్చి మొక్కలను విద్యుత్ అధికారులు పూర్తిగా తొలగించారు.సమస్యను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించినందుకు స్థానిక ప్రజలు జనంసాక్షి కి కృతజ్ఞతలు తెలుపుకున్నారు.


తొలగించిన తర్వాత ఉన్న ట్రాన్స్ఫార్మర్




## ముమ్మరంగా టిడిపి పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభం

కోదాడ,జనంసాక్షి:
తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం శుక్రవారం అనంతగిరి మండలం త్రిపురవరం గ్రామంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమానికి కోదాడ నియోజకవర్గ కోఆర్డినేటర్,రాష్ట్ర పార్టీ నాయకులు ముత్తినేని శైలేశ్వరరావు,పార్లమెంటరీ పార్టీ నాయకులు కొల్లు నరసయ్య ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా తెలంగాణలో అధికారంలో లేకపోయినా నేటి కీ ఎంతోమంది కార్యకర్తలు పార్టీని అంటిపెట్టుకొని ఉన్నారని పేర్కొన్నారు. అనంతరం అనంతగిరి మండల అధ్యక్షులు చాపల శ్రీనివాసరావు మాట్లాడుతూ దేశంలో 1239 పార్టీలు ఉన్నాయని,ఒక ప్రాంతీయ పార్టీగా ఉన్న తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదులో 8వ స్థానంలో ఉండటం ఈ పార్టీకి ఉన్నటువంటి గౌరవం,ఔన్నత్యానికి మేము అందరం గర్విస్తున్నామని ఆశా భావం వ్యక్త చేశారు.మండలంలో అత్యధిక సభ్యత్వాలు నమోదు చేస్తామని ఈ సందర్భంగా వారు ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు,త్రిపురవరం గ్రామ శాఖ కొత్తా నరేష్ రెడ్డి, సాయన్న, రాంబాబు,నరేష్,వీరబాబు,సాయి,నరసయ్య,వెంకట్,నరేష్,అర్జున్,శివ,మంద కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయాల నిర్వాహకులు అప్రమత్తంగా ఉండాలి

### సిఐ ధనుంజయ



కొండమల్లేపల్లి, నవంబర్ 8 (జనంసాక్షి ) : దేవాలయాల అర్చకులు, నిర్వాహకులు, ఆలయ కమిటీ సభ్యులు అప్రమత్తంగా ఉండాలని కొండమల్లేపల్లి సిఐ ధనుంజయ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల దొంగతనాలు ఎక్కువయ్యాయని ఇప్పటివరకూ ఎవరూ లేని ఇళ్లే లక్ష్యంగా చేసుకొని దొంగలు రెచ్చిపోయేవారని ఇప్పుడు ఆలయాలపై పడ్డారు రాత్రివేళల్లో చోరీలకు పాల్పడుతున్నారు.దేవుడి విగ్రహాలపై ఉన్న బంగారం, వెండి ఆభరణాలను దోచుకుపోతున్నారు.హుండీలను పగులగొట్టి నగదుతో పరారవుతున్నారు.కొండమల్లేపల్లి సర్కిల్ పరిధిలో దేవాలయాలు ఎన్నో ఉన్నాయని భక్తులు ఎంతో నమ్మకంతో భక్తి శ్రద్ధలతో పూజలు చేస్తుంటారు.ఇటువంటి చోట్ల నేడు భద్రత కరువైంది. కొన్నిచోట్ల హుండీలను ఎత్తుకెళ్లి దూరంగా ఉన్న పొలాలు తోటల్లో పడేస్తున్నారని పోలీస్ శాఖ కొన్ని చోట్ల సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినా వాటిని సైతం ధ్వంసం చేస్తున్నారు.తర్వాత దొంగతనం చేసి సొత్తుతో పరారవుతున్నారన్నారు.ఆలయాల్లో తప్పనిసరిగా సెక్యూరిటీ గార్డ్సను నియమించుకోవాలన్నారు. ఆలయాలను మూసివేసినప్పుడు తాళాలు సక్రమంగా వేశారో లేదో చూసుకోవాలని తెలిపారు.నిఘా కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు.రాత్రి వేళ లైట్లు వేసి ఉంచాలన్నారు పోలీసుల బీట్ బుక్‌ను ఏర్పాటు చేయించుకోవాలని సూచించారు. ఆలయ ఆవరణలో పెంపుడు కుక్కలను పెంచుకుంటే చాలా మంచిదని అన్నారు.రాత్రి గాని పగలు గాని కొత్తవారు అనుమాన స్పదంగా కనపడినట్లయితే 100 కాల్ ద్వారా పోలీస్ వారికి సమాచారం అందించాలన్నారు. అదేవిధంగా ట్రాక్టర్ దొంగతనాలు జరుగుతున్నాయి కాబట్టి యాజమాన్లు జాగ్రత్తగా ఊరు బయట పొలాల యందు పార్కింగ్ చేయకుండా మనుషులు ఉండే ప్రదేశాల్లో పార్కింగ్ చేసుకోవాలని వారి ఇంటి ఆవరణలో ట్రాక్టర్స్ పార్కింగ్ చేసుకుని జాగ్రత్తలు వహించలన్నారు సాధ్యమైనట్లయితే 2000 నుండి 2500 రూపాయల ఖర్చు గల జిపిఎస్ అందుబాటులో ఉన్నయి కాబట్టి అట్టి జిపిఎస్ మీ యొక్క ట్రాక్టర్లకు ఫిట్టింగ్ చేయించుకోగలరని కొండమల్లేపల్లి సిఐ ధనుంజయ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## సమయపాలన పాటించకుంటే

# చర్యలు తప్పవు

### డి సి హెచ్ ఎస్ డాక్టర్ చిన్ను నాయక్

రామన్నపేట, నవంబర్ 8 (జనంసాక్షి):
వైద్యులు వైద్య సిబ్బంది సమయపాలన పాటించకుంటే చర్యలు తప్పవని డి సి హెచ్ ఎస్ డాక్టర్ చిన్ను నాయక్ హెచ్చరించారు. శుక్రవారం రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రిని నకిరేకల్ ఎమ్మెల్యే ,ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ వేముల వీరేశం సూచనల మేరకు ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. రికార్డులను పరిశీలించారు. శానిటేషన్ పనులను పరిశీలించి కొన్ని సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. ఆయన వెంట ఆస్పత్రి సూపరిండెంట్ డాక్టర్ బి వీరన్న, సివిల్ సర్జన్ ఈశ్వర్, అసిస్టెంట్ సివిల్ సర్జన్ మాధవాచారి తదితరులు ఉన్నారు.



# ఘనంగా ముగిసిన జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరం..

దమ్మపేట నవంబర్ 8 (జనం సాక్షి): దమ్మపేట మండల కేంద్రంలోని మల్లారం గ్రామంలో అశ్వరావుపేట వ్యవసాయ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరం ముగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ ఆయిల్ ఫెడ్,మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ. టి. సుధాకర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సామాజిక సేవను ఒక బాధ్యతగా విద్యార్థి దశ నుంచే అలవర్చుకోవాలని విద్యార్థులు,వ్యవసాయ రంగంలోని నూతన సాంకేతిక పద్ధతులపై తగిన అవగాహన కలిగి ఉండి,రైతుల అభ్యుదయానికి కృషి చేయాలి అన్నారు. అదేవిధంగా ఆయిల్ ఫామ్ రైతుల అభివృద్ధికి,ఆయిల్ దిగుబడి పెంపొందించడానికి ఆయిల్ ఫేడ్ చేస్తున్న కృషిని రైతులకు,విద్యార్థులకు వివరించారు. అనంతరం ఆయిల్ ఫేడ్ డిఈ బాలకృష్ణ మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ విస్తీర్ణం పెంచే దిశగా ఆయిల్ ఫెడ్ చేపడుతున్నటువంటి కార్యక్రమాలను గురించి వివరించారు.




అనంతరం వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ జే హేమంత్ కుమార్ మాట్లాడుతూ ఈ వారం రోజులపాటు జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరంలో భాగంగా, విద్యార్థులు చేపట్టిన కార్యక్రమాలకు గాను, వారిని అభినందించారు. ఇకముందు కూడా విద్యార్థులు ఇటువంటి మంచి కార్యక్రమాలు మరిన్ని చేపట్టాలి అన్నారు. ఈ కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించిన మల్లారం గ్రామ ప్రజలకు, పెద్దలకు, ప్రజా ప్రతినిధులకు,మీడియా మిత్రులకు శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ సేవా పథకం అధికారులు డాక్టర్ ఎం రాంప్రసాద్,డాక్టర్ పి రెడ్డి ప్రియ,డాక్టర్ టి శ్రావణ్ కుమార్ శాస్త్రవేత్త కే. కోటేశ్వర్,మల్లారం గ్రామ రైతులు,వ్యవసాయ కళాశాల యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయంపై అవగాహన శిక్షణ సదస్సు

**ఉత్తమ అనుభవం గల రైతులతో శిక్షణ**

**రసాయన మందులు వాడకుండా ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ**

**రైతు ఉత్పత్తులు మరియు స్టాల్స్ నిర్వహణ**

**వినీల్ రెడ్డి జనరల్ సెక్రటరీ తెలంగాణ డెవలప్మెంట్ ఫోరమ్**



మర్రిగూడ, నవంబర్ 8,( జనంసాక్షి) పకృతి వ్యవసాయంపై అవగాహన శిక్షణ సదస్సు తెలంగాణ డెవలప్మెంట్ ఫోరమ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలంగాణ డెవలప్మెంట్ ఫోరమ్ జనరల్ సెక్రటరీ వినీల్ రెడ్డి తెలిపారు. మర్రిగూడ మండల కేంద్రంలోని భారతి గార్డెన్ లో నవంబర్ 9 శనివారం ఉదయం నిర్వహించబడుతుందని రైతులందరూ ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు, సందర్భంగా వినీల్ రెడ్డి మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం చేస్తున్న ఉత్తమ రైతులతో శిక్షణ శిబిరం రైతులు ప్రకృతి వ్యవసాయం ఏ విధంగా చేయాలి, ఎల్సిడి స్క్రీన్ పై బొమ్మలు మరియు వీడియోలతో శిక్షణ తరగతులు నిర్వహిస్తామని, రైతులు భూసార పరీక్షలు ఏ విధంగా చేయాలి, ప్రకృతిలో లభించే సహజసిద్ధమైన విత్తనాలు ఏ విధంగా స్వీకరించాలి, రసాయన మందులు వాడకుండా ప్రకృతి వ్యవసాయం ఏ విధంగా చేయాలి, అనే వివిధ అంశాలపై శిక్షణనిర్వహిస్తున్నట్లు, రైతుల ఉత్పత్తులు మరియు స్టాల్స్ నిర్వహిస్తామని తెలంగాణ డెవలప్మెంట్ ఫోరమ్ జనరల్ సెక్రెటరీ వినీల్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు,

# నివాసాలకు స్టిక్కర్లు పూర్తి..నేటి నుండి మొదలైన సర్వే

**10052 ఆవాసాలకు**

**స్టిక్కర్లు అతికించిన ఎన్యుమరేటర్లు**

**815 మంది ఎన్యుమరేటర్లతో**

**నేటి నుండి 75 ప్రశ్నలతో కూడిన సర్వే ప్రారంభం..**

**సరైన పత్రాలతో వాస్తవాలతో కూడిన**

**సమాచారం తెలిపి సర్వేకు సహకరించాలి..**

**ఎస్ రమణారెడ్డి ఆర్డీవో దేవరకొండ**

దేవరకొండ, నవంబర్8(జనం సాక్షి) తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన సమగ్ర ఇంటి కుటుంబ సర్వే (సామాజిక,ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ) దేవరకొండ రెవెన్యూ డివిజన్లో సర్వేలో భాగంగా ఎన్యుమరేటర్లు ఇంటింటికి వెళ్లి స్టిక్కర్లను అతికించడంతో , కుటుంబాల సంఖ్య నిర్ధారించడం పూర్తయిందని నేటి (శనివారం)నుండి సర్వే ప్రారంభమవుతుందని దేవరకొండ ఆర్డిఓ ఎస్ రమణా రెడ్డి పేర్కొన్నారు. సర్వే చేయుటకు వచ్చిన ఎన్యుమేరేటర్లకు సరైన పత్రాలతో సిద్ధంగా ఉండి వాస్తవాలతో కూడిన పూర్తి సమాచారాన్ని ఇవ్వాలని, స్థానిక ప్రజా ప్రతినిధులు, కుల సంఘాలు విద్యావంతులు సర్వే విజయవంతం చేయడానికి సహకరించాలని కోరారు.

సర్వే సిబ్బంది వివరములు:-



దేవరకొండ రెవెన్యూ డివిజన్లో మొత్తం 9 మండలాలు పాటు మున్సిపాలిటీతో కలుపుకొని 1,00,952 ఆవాసాలు ఉన్నట్లు ,వీటిలో సర్వే చేయుటకు 815 ఎన్యుమరేటర్లతో, 892 ఈపిలలో 81 సూపర్వైజర్లు సర్వేలో పాల్గొంటారని సంబంధిత శాఖ అధికారి ఆర్డిఓ శుక్రవారం వెల్లడించారు. ప్రతి 12 మంది ఎన్యుమరేటర్లకు ఒక సూపర్వైజర్, ప్రతి మండలానికి ఒక నోడల్ స్పెషల్ ఆఫీసర్ నియమించి ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుంటామని తెలిపారు. ఒక్కో ఎన్యుమరేటర్ 150-170 ఇళ్లలో 75 రకాల ప్రశ్నలతో కూడిన వివరాలను సేకరించాల్సి ఉంటుందని తెలిపారు. ఈ సర్వే 9వ తారీకు నుండి 18వ తారీకు వరకు కొనసాగుతుందని,ఎన్యుమరేటర్లు ఇంటికి వచ్చి ప్రశ్నలు అడిగినప్పుడు సరైన సమాధానాలు తెలిపి వారికి సహకరించాలన్నారు. దీని ద్వారా రాష్ట్రంలో కులాల వారీగా వివరాలతో పాటు విద్యావంతులు,ఉద్యోగులుగా, వ్యాపారస్తులుగా, విద్యకు దూరంగా ఉండి వివిధ వృత్తులపై ఉన్న వ్యక్తుల లెక్క తెలుతుందని అన్నారు.

# రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

## - కాంగ్రెస్ పార్టీ అనంతగిరి మండల అధ్యక్షులు ముస్కు శ్రీనివాస్ రెడ్డి



కోదాడ,జనంసాక్షి: రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని, ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ అనంతగిరి మండల అధ్యక్షులు ముస్కు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం కోదాడ పట్టణంలో జనంసాక్షితో వారు మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని వారు అన్నారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలని సూచించారు. రైతుల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని వారు పేర్కొన్నారు. కొను గోలు కేంద్రాల వద్ద సిబ్బంది ఎల్లప్పుడూ రైతులకు అందుబాటులో ఉండాలని కోరారు. రైతులందరూ తమ పంట పొలాల వద్ద ధాన్యాన్ని ఆరబెట్టుకొని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని అన్నారు. వారివెంట కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రం వెంకటరెడ్డి ఉన్నారు.

# వెంటనే జర్నలిస్టులకు సభ్యత్వాలు ఇవ్వాలి : టీడబ్ల్యూజేఎఫ్



**ఇళ్ల స్థలాల ప్రక్రియను వేగవంతం చేయాలి**

**అక్రిడిటేషన్ లపై నిర్ణయాలు జర్నలిస్టులకు మేలు చేసేలా ఉండాలి**

**లేనిపక్షంలో ఆందోళనలు**

**టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా కమిటీ**

ఖమ్మం, (జనం సాక్షి ) :

ఖమ్మం నియోజకవర్గంలోని జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలకు సంబంధించిన సభ్యత్వ రశీదులను వెంటనే ఇవ్వాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ఖమ్మం జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఖమ్మంలోని మంచికంటి మీటింగ్ హాల్ లో శుక్రవారం సమావేశం జరిగింది. స్తంభాద్రి జర్నలిస్టు హౌజింగ్ సొసైటీకి అర్హులైన 320 మందికి పైగా జర్నలిస్టులు రూ. 1,100 చెల్లించి... డిక్లరేషన్ ఫామ్ లు ఇచ్చి నెలలు గడుస్తున్నా ఇంతవరకూ సభ్యత్వ రశీదులు ఇవ్వకపోవడాన్ని సమావేశం తప్పు పట్టింది. రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మూడు జర్నలిస్టు యూనియన్ లు టీయూడబ్ల్యూజే (ఐజేయూ), టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్), టీడబ్ల్యూజేఎఫ్ తో పాటు సొసైటీ పాలకవర్గం ఇప్పటికీ పలు దఫాలుగా సమావేశాలు నిర్వహించినా ఇళ్ల స్థలాల ప్రక్రియలో ఒక్క అడుగు కూడా ముందుకు పడకపోవడాన్ని టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా కమిటీ తీవ్రంగా ఖండించింది. కనీసం సభ్యత్వాలు కూడా ఇవ్వలేని స్థితిలో ఉంటే ఇళ్ల స్థలాలు ఎప్పటికి వచ్చేదని కమిటీ ప్రశ్నించింది. జిల్లా కేంద్రంలోని హౌసింగ్ సొసైటీ తీరే ఇలా ఉంటే.. భవిష్యత్తులో నియోజకవర్గాలు, మండలాల జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఎలా ఇప్పించగలుగుతామని సభ్యులు ప్రశ్నించారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల ప్రక్రియ వేగవంతం పై సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ని కలిసి వినతిపత్రం ఇవ్వాలని టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కమిటీ నిర్ణయించింది. యూనియన్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టడంతో పాటు మహాసభల నిర్వహణకు ఏర్పాట్లు... భవిష్యత్తు పోరాటాల కార్యాచరణ ఎలా ఉండాలో ఈ సమావేశం చర్చించింది. అక్రిడిటేషన్ ల విషయంలో రాష్ట్రస్థాయిలో జరుగుతున్న చర్చలు అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులకు మేలు చేసేలా ఉండాలే తప్ప నష్టం చేస్తే మాత్రం టీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపట్టాలని సమావేశం తీర్మానించింది. టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు పల్లా కొండలరావు అధ్యక్షతన నిర్వహించిన కమిటీ సమావేశంలో కార్యదర్శి కె.శ్రీనివాసరెడ్డి, కోశాధికారి తేనె వేంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు గరిడేపల్లి వెంకటేశ్వర్లు, అంజయ్య, సహాయ కార్యదర్శి మోహన్ రావు, నాగుల్ మీరా, సభ్యులు శ్రీధర్, కె. శివారెడ్డి, చంద్రశేఖర్, బంకా వెంకటేశ్వర్లు, వీసారపు అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సీఎం రేవంతరెడ్డి జన్మదిన వేడుకలు

# రాష్ట్ర ప్రజల ఆరాధ్యుడు సిఎం రేవంత్ రెడ్డి



### జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే బాలు

దేవరకొండ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మూసీ పునరుజ్జీవన సంకల్ప పాదయాత్రను ప్రారంభించారు. ఈ పాదయాత్ర యాదాద్రి జిల్లాలోని వలిగొండ మండలం, సంగెం గ్రామం నుంచి ప్రారంభమైంది. పాదయాత్రలో భాగంగా, సంగెం %–% భీమలింగం %–% ధర్మారెడ్డిపల్లి కెనాల్ %–% నాగిరెడ్డిపల్లి రోడ్డు వరకు 2.5 కిలోమీటర్ల మేర నడిచేలా సీఎం రేవంత్ రెడ్డి పథకాన్ని రూపొందించారు. ఈ పాదయాత్ర ప్రారంభానికి ముందు, సంగెం గ్రామంలోని మూసీ నది ఒడ్డున ఉన్న భీమలింగం వద్ద ముఖ్యమంత్రి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం, ఆయన పాదయాత్ర కొనసాగించారు. రేవంత్ రెడ్డి ఈ పాదయాత్రలో మూసీ నది కాలుష్య సమస్యపై అవగాహన కల్పించేందుకు, ప్రజలను ప్రేరేపించేందుకు ప్రయత్నిస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ శుభాకాంక్షలు తెలిపారు.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండలం, బయ్యారం క్రాస్ రోడ్ నందు గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో







**కల్లూరులో కోలాహాలంగా**

**ఎమ్మెల్యే మట్టా రాగమయి ఆధ్వర్యంలో**

పాల్వంచ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో





పాల్వంచ పట్టణ కాంగ్రెస్ కార్యాలయంలో



వేములపల్లి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాలి కాంతారెడ్డి ఆధ్వర్యంలో



మణుగూరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ప్రజా భవన్ నందు



టేకులపల్లి పార్టీ క్యాంప్ కార్యాలయంలో



కారేపల్లిలో..





భూదాన్ పోచంపల్లి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను శు క్రవారం రోజున భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలోని నేతాజీ చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో





బూర్గంపహాడ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండల కేంద్రం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పినపాక నియోజకవర్గం బి బ్లాక్ మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు బర్ల నాగమణి ఆధ్వర్యంలో



ఆళ్లపల్లి మండల కేంద్రంలో, మర్కోడు గ్రామపంచాయతీలో

## ప్రజా పోరాటాల దిక్సూచి సీపీఐ(ఎం) 10న సీపీఐ(ఎం) మండల మహాసభ






కారేపల్లి,నవంబర్08(జనంసాక్షి) : దేశంలో సీపీఐ(ఎం) ప్రజాపోరాటలకు మార్గదర్శకత్వం వహిస్తూ దిక్సూచిగా నిలుస్తుందని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కే.నరేంద్ర అన్నారు. శుక్రవారం కారేపల్లిలో విలేకరులతో మాట్లాడుతూ నిరంతరం ప్రజల వద్దే ఉంటూ వారి సమస్యలపై పోరాడుతూ ప్రజాభిమానాన్ని చూరగుంటుందన్నారు. దేశాభివృద్ధి అంటే పేదల సగటు జీవన ప్రమాణాలు పెరగాలని సీపీఐ(ఎం) విశ్వసిస్తుందన్నారు. దేశంలో కొందరి అస్తులు పెరిగినంత మాత్రమైన అభివృద్ధి కాదన్నారు. ప్రజల మధ్య జాతి, మతం, ప్రాంతం వంటి అసమానతలను రగిల్చి బూర్జువ పార్టీలు పబ్బంగడుపుకోవాలని చూస్తుంటాయన్నారు. ఆ పార్టీల నిజస్వరూపాన్ని ప్రజలను వివరించి చైతన్యం చేయటమే సీపీఐ(ఎం) కర్తవ్యంగా భావిస్తుందన్నారు. సీపీఐ(ఎం) క్రింది స్థాయి నుండి కేంద్ర స్థాయికి ప్రజాస్వామ్య యుతంగా మహాసభలను నిర్వహించుకుంటూ కమిటీలను ఎన్నుకుంటుందన్నారు. దానిలో భాగంగా ఈనెల 10వ తేదిన సీపీఐ(ఎం) కారేపల్లి మండల మహాసభ కారేపల్లిలో దమ్మాలపాటి వెంకటేశ్వర్లు నగర్ రేపాకుల లాలయ్య, భూక్యా జగ్యా ప్రాంగణంలో జరుపుతున్నట్లు తెలిపారు. ఈ మహాసభలకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర నేతలు పోతినేని సుదర్శన్‌రావు, పీ.సోమయ్య, నున్నా నాగేశ్వరరావు హాజరు కానున్నట్లు తెలిపారు. మహాసభను జయప్రదం చేయాలని కే.నరేంద్ర కోరారు.

## కారేపల్లిలో ముమ్మరంగా సీసీఐ పత్తి కొనుగోళ్లు



కారేపల్లి,నవంబర్ 08 (జనంసాక్షి) : కారేపల్లి సీసీఐ ఆధ్వర్యంలో పత్తి కొనుగోళ్ళను శుక్రవారం ముమ్మరంగా చేపట్టింది. లక్ష్మిప్రియ కోటక్ జిన్నింగ్ మిల్ ఏర్పాటు చేసిన సీసీఐ కొనుగోలు కేంద్రానికి 45 వాహనాలలో పత్తిని రైతులు తీసుకవచ్చారని ఇల్లందు మార్కెట్ కమిటీ కార్యదర్శి నరేష్ తెలిపారు. సీసీఐ బయ్యర్లు వాటిని పరిశీలించి 29 వాహనాలలోని పత్తిని కొనుగోలు చేశారన్నారు. మిగతా వాటిని నిబంధనల ప్రకారం కొనుగోలు చేస్తామన్నారు. కొనుగోళ్లు పారదర్శకంగా జరుగుతున్నాయనానస్త్ర. రైతులు మధ్యదళారిలతో నష్టపోకుండా సీసీఐ కేంద్రాన్ని ఏర్పాటు చేసిందని దానిని రైతు సోదరులు వినియోగించుకోని మద్దతు ధర పొందాలని కోరారు. ఈకార్యక్రమంలో రంజిత్, మున్నీర్ తదితరులు పాల్గొన్నారు.

## డిస్ట్రిక్ కోఆపరేటివ్ ఆఫీసర్‌కు ఎలక్ట్రిసిటీ యూనియన్ వినతి



పాల్వంచ, నవంబర్ 08 (జనంసాక్షి) : తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ (హెచ్142) రాష్ట్ర అధ్యక్షుడు కెవి రామారావు ఆధ్వర్యంలో శుక్రవారం కొత్తగూడెంలోని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిస్ట్రిక్ట్ కోఆపరేటివ్ ఆఫీసర్ ను కలిసి వినతి పత్రం ఇచ్చారు. గత 5 సంవత్సరాల నుండి కేటీపీఎస్ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ పాలకవర్గం సభ్యుల లాభాల వాటాను పంచలేదని ఈలోగా పాలకవర్గం కాల పరిమితి ముగిసినట్లు జిల్లా కోపరేటివ్ అధికారి ప్రకటించినట్లు తమ యూనియన్ దృష్టికి వచ్చినట్లు తెలిపారు. గత పాలకవర్గం నుంచి ముగ్గురు సభ్యులతో కూడిన త్రీ మెన్ కమిటీ నియమిస్తూ సొసైటీ సభ్యులకు నేరుగా వ్యక్తిగత బ్యాంక్ అకౌంట్లకు " ప్రాఫిట్ షేర్" ను వేసేలా చర్యలు తీసుకోవాలని రామారావు కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు డి సత్యరాజ్ స్టీవెన్, వెంపటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## పెద్దమ్మతల్లికి ఘనంగా పంచామృతాభిషేకం

పాల్వంచ, నవంబర్ 8 (జనంసాక్షి) :
మండలంలోని కేశవాపురం-జగన్నాధపురం గ్రామాల మధ్య వేంచేసి ఉన్న శ్రీ కనకదుర్గ దేవస్థానం(పెద్దమ్మతల్లి గుడి)లో శుక్రవారం పురష్కరించుకొని అమ్మవారికి పంచామృతాలతో వైభంగా అభిషేకాన్ని నిర్వహించారు. ముందుగా మేళతాళాలతో దేవస్థాన అర్చకులు, భక్తులు అమ్మవారి జన్మస్థలం వద్ద ఉన్న అమ్మవారికి పంచామృతాలు, పసుపు, కుంకుమ, గాజులు హారతి సమర్పించి అనంతరం మూలవిరాట్‌కి పూజలు చేశారు. అభిషేకం అనంతరం పంచహారతులు, నివేదన, నీరాజన మంత్రపుష్పం తదతర పూజా కార్యక్రమాలు జరిపారు. పూజా కార్యక్రమాల్లో అనేక మంది భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

## నిబంధన మేరకు ధాన్యం కొనుగోలు చేయాలి:కొత్వాల




పాల్వంచ, నవంబర్ 8 (జనంసాక్షి) :
రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వ నిబంధనల మేరకే కొనుగోలు చేసి, వారికి సన్నరకం ధాన్యంపై రూ.500లు బోనస్ పొందేలా చర్యలు తీసుకోవాలని డిసిఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం సేకరణకు నియమితులైన సెంటర్ ఇంఛార్జులకు ఖమ్మంలోని డిసిఎంఎస్ కార్యాలయంలో శుక్రవారం అవగాహనా, శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కొత్వాల మాట్లాడుతూ 2024-25 ఖరీఫ్ సీజన్ కు గాను ఎ గ్రేడ్ రకానికి రూ.2,320, సాధారణ రకానికి రూ.2300లు ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించిందన్నారు. రైతులు పండించిన సన్నధాన్యానికి ప్రభుత్వం క్వింటాకు రూ.500ల బోనస్ ఇవ్వనున్నదని అన్నారు. సెంటర్ ఇంచార్జులు ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల మేరకు చర్యలు తీసుకోవాలని కోరారు. కేంద్రం వద్దనే ఇంచార్జులు వుండి రైతులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూడాలని కొత్వాలన్నారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ బిజినెస్ మేనేజర్ కె సందీప్ పాల్గొన్నారు.

**ఎన్.ఎస్.యు.ఐ ఆధ్వర్యంలో సీఎం జన్మదిన వేడుకలు...**






## తుంగతుర్తిలో ఘనంగా సీఎం.. రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు..

తుంగతుర్తి నవంబర్ 8 (జనం సాక్షి)
తుంగతుర్తి మండల కేంద్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ శ్రేణులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు తుంగతుర్తి మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి చౌరస్తా వద్ద కాంగ్రెస్ మండల పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్ మాట్లాడుతూ... ఎలాంటి రాజకీయ ఫ్యామిలీ బ్యాక్ గ్రౌండ్ లేకున్నా.. అట్టడుగు స్థాయి నుండి రాజకీయ మొదలుపెట్టి స్థానిక సంస్థల ఎన్నికల్లో జడ్పిటిసి గా విజయం సాధించే ప్రజాప్రతినిధిగా పొలిటికల్ కెరీర్ మొదలు పెట్టారన్నారు. తన శక్తి సామర్థ్యాలతో తక్కువ కాలంలోనే ఎమ్మెల్సీ ఎమ్మెల్యేగా గెలిచి అసెంబ్లీలో అడుగు పెట్టారన్నారు. తదనంతరం తన రాజకీయ వ్యూహాలు పదునైన విమర్శనస్త్రాలతో అనతికాలంలోనే పెద్ద నేతగా గుర్తింపు పొంది ఎంపీగా పార్లమెంట్లో అడుగుపెట్టారన్నారు. తన రాజకీయ జీవితంలో ఎన్నో సవాళ్లు కేసులు ఎదురైన భయపడకుండా ధైర్యంగా ఎదుర్కొన్నారన్నారు. జైలు జీవితం కూడా గడిపినప్పటికి చెక్కుచెదరని మనోధైర్యంతో రాజకీయ ప్రత్యర్థులను మట్టి కరిపించి 2024 సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అధికరణం తీసుకురావడమే కాకుండా ఏకంగా రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయిన డైనమిక్ లీడర్ ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి హెూదాలో మొట్టమొదటి బర్త్డే జరుపుకుంటున్న రేవంత్ రెడ్డికి యావత్తు తుంగతుర్తి మండల కాంగ్రెస్ పార్టీ పక్షాన శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని రానున్న రోజుల్లో అత్యున్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. అనంతరం మూసి ప్రక్షాళన కోరుతూ మొదలుపెట్టిన ముఖ్యమంత్రి పాదయాత్రకు సంఘీభావం తెలపడానికి తుంగతుర్తి మండలం నుండి భారీ కార్ల ర్యాలీతో బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి,డిసిఎంఎస్ డైరెక్టర్, తుంగతుర్తి సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళ అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ కిషన్ రావు, ఉపాధ్యక్షుడు చింతకుంట్ల వెంకన్న,జిల్లా నాయకులు తిరుమల ప్రగడ కిషన్ రావు, దాయం ఝాన్సీ రాజిరెడ్డి, మండల మహిళా కమిటీ అధ్యక్షురాలు పులి సత్తమ్మ, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు తప్పట్ల శంకర్, కేతిరెడ్డి రవీందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఉప్పుల రాంబాబు యాదవ్, గుండగాని మహేందర్, రుద్ర రామచంద్రు, మిట్టగడుపుల అనూక్, చిలకల వెంకన్న, చింతకుంట్ల బాబు, కలకోట్ల మల్లేష్, కటకం వెంకటేశ్వర్లు, పెద్ద బోయిన అజయ్, ముత్యాల వెంకన్న,దేవరపు రమేష్, గంగరాజు, కొండ రాజు, చిర్ర నరేష్, ఎనగందుల మల్లేష్ నేత,బొంకురి నాగయ్య, మంగళపల్లి నాగరాజు, పోలేపాక అంజయ్య, బొంకురి రమేష్, సుమన్,తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు...



నిడమనూరు ( జనం సాక్షి) సబ్బండ కులాల అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు యడవెల్లి రంగశాయి రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకుల మాజీ ప్రజాప్రతినిధుల మధ్య కేక్ కట్ చేసి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల పక్షపాతి, సబ్బండ కులాల ఆర్థిక అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యంమని ఆయన అన్నారు. ప్రస్తుతం మండలంలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ దాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు నాణ్యమైన ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర, బోనస్ 500 రూపాయలు పొందాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు పలు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### ఇదేనా ప్రత్యేక అధికారుల పాలన..

# అస్థవ్యస్తంగా పారిశుద్ధ్యం

**స్వచ్ఛ సర్వేక్షన్ నిర్లక్ష్యం చేస్తున్న అధికారులు**

**మండలంలో పేరుకుపోతున్న చెత్తచెదారం**







నిడమనూరు (జనం సాక్షి) పంచాయతీల పరిపాలనలో సర్పంచుల పదవి కాలం ముగిసి ఆరు నెలలు గడిచింది. అప్పటినుండి ఇప్పటివరకు గ్రామాల్లోని పంచాయతీ పారిశుధ్యం వ్యవస్థ అస్థ వ్యస్థంగా మారింది. ముఖ్యంగా వేసవికాలం,వర్షాకాలం ముగిసి చలికాలం లో ఉన్నాము. త్రాగునీరు, పారిశు ధ్యం, పూర్తిగా స్తంభించిందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు .కనీసం వర్షాకాలంలోనైనా దోమలకు ఫ్యాగింగ్ పిచికారి చేయలేని దుస్థితిలో నేటి ప్రభుత్వం ఉందని ప్రజలు ఆరోపిస్తున్నారు. చెత్త సేకరణ కూడా నామమాత్రంగానే కొనసాగిస్తున్నారని ప్రజల విమర్శిస్తున్నారు. డంపింగ్ యార్డ్ లను ఉపయోగించుకునే పరిస్థితి గ్రామాల్లో కనిపించడం లేదని ప్రజలు వాపోతున్నారు. దీంతో గ్రామీణ ప్రజలు జ్వరము మలేరియా డెంగ్యూ తదితర రోగాల బారిన పడుతున్నట్లు పలు గ్రామస్తులు చెబుతున్నారు. ఆరోగ్యశాఖ అధికారుల లెక్కలు కూడా ఈ విషయాన్ని రుజువు చేస్తున్నాయి. మండల ప్రత్యేక అధికారులు జాడ గ్రామాల్లో కనిపించడం లేదని విమర్శలున్నాయి.

**స్వచ్ఛ సర్వేక్షన్ ఎక్కడ...?**

పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని ప్రజలందరూ సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని ఉద్దేశంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛ సర్వేక్షన్ పథకంలో మొక్కలు నాటడం వీధులను శుభ్రం చేయడం పిచ్చి మొక్కలను తొలగించడం చేస్తుంటే మండలంలోని తుమ్మడం గ్రామంల్లో ని విద్యుత్ ప్రధాన ట్రాన్స్ఫారం చుట్టూ ప్రమాదకరంగా పిచ్చి మొక్కలు ఏపుగా పెరిగి విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంనికి నిదర్శనంగా మిగిలాయి . మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య శాఖ కేంద్రం ఆవరణంలో చెత్తచెదారంతో దర్శనమిస్తున్న తీరు అధికారుల నిర్లక్ష్య ధోరణికి అద్దం పడుతుంది. ఇప్పటికైనా ఉన్నత అధికారులు గ్రామాల్లో పేరుకుపోతున్న పారిశుద్ధంపై చర్యలు చేపట్టి ప్రజలను రోగాల బారి నుండి కాపాడాలని పలువురు కోరుతున్నారు.



## గుత్తా క్యాంప్ కార్యాలయంలో ఘనంగా సీఎం పుట్టిన రోజు వేడుకలు

నల్గొండ టౌన్, నవంబర్ 08(జనంసాక్షి)

జన నేత తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి క్యాంపు కార్యాలయములో కేక్ కట్ చేసి జన్మదిన కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు మాజీ జడ్పీటీసీ చిట్ల వెంకటేశం,ముత్తినేని శ్యామ్ సుందర్, అయితగాని స్వామి గౌడ్, నాగులవంచ వెంకటేశ్వర్ రావ్, మునాసు వెంకన్న,శ్రీరామదాసు హరికృష్ణ,చిలకరాజు శ్రీనివాస్,జాకటి మోష, నలపరాజు శ్రీనివాస్,రాగి మురళి మండలి పరమేష్ ఏపీఎస్ అమరేందర్, పిఏ రాం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఉట్కూరి వేమన్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు మాజీ ప్రజా ప్రతినిధులతో కలిసి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.

# నిర్బంధాలతో ప్రభుత్వాన్ని నడపలేరు

**మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి..**

**మూసి సుందరీకరణ తర్వాత ముందు రైతు సమస్యలు తీర్చండి**

**సీసీఐ కేంద్రాలు ఏర్పాటు చేశారు తేమ శాతం సాగు చూపించి పత్తి కొనడం లేదు**

**రైతులకు రుణమాఫీ, రైతుబంధు, రైతు బీమా నిధులు వెంటనే విడుదల చేయండి**

**వరి ధాన్యానికి క్వింటాల్ కు 500 బోనస్ ను వెంటనే అందించాలి**

**గ్రామాలలో గ్రామపంచాయతీ నిధులు లేక అభివృద్ధి పూర్తిగా ఆగిపోయింది**

**4000 పెన్షన్, రేషన్ కార్డులు, ఇండ్లు, కళ్యాణ లక్ష్మి తులం బంగారం, మహిళలకు 2500 వెంటనే అమలు చేయండి**

**వంద రోజులలో 6 గ్యారెంటీ ఏమయ్యాయి**

మర్రిగూడ, నవంబర్ 8,( జనంసాక్షి) :

ప్రజలు అధికారం ఇస్తే మూడు నెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం చేతకానితనం బయటపడ్డది, దాన్ని కప్పిపుచ్చుకోవడానికి ఈ పాదయాత్రలు .. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రేవంత్ రెడ్డి మాట్లాడినట్టు కాదు ప్రజలు అధికారం ఇచ్చారు, అభివృద్ధి చేసి చూపియండి మా అంటే గొప్పగా మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి..నిర్బంధాలతో ప్రభుత్వాన్ని నడపలేరని మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాదయాత్ర నేపథ్యంలో శుక్రవారం మునుగోడుమాజీ ఎమ్మెల్యేలు ఆయన నివాసంలో పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. ఈ సందర్భంగా మండలంలోని ముఖ్య నాయకులు ఆయన నివాసానికి చేరుకుని సంఘీభావం తెలిపారు. వారితో మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ మూసి సుందరీకరణ కాంగ్రెస్ అధినేత్రి అల్లుడు కి లక్షన్నర కోట్లు కానుక కోసమేనని రైతు సమస్యలు పట్టించుకోకుండా అభివృద్ధి గాలికి వదిలేసి కాంగ్రెస్ పాలన సాగుతుంది, అసలు రాష్ట్రంలో ప్రభుత్వం ఉందా లేదా అనుమానం కలుగుతుందని రైతు సమస్యలు పట్టించుకోకుండా ప్రభుత్వం వ్యవహరించడం చాలా బాధాకరం రాష్ట్రంలో రైతులు ఆందోళన చెందుతుంటే కాంగ్రెస్ ప్రభుత్వం నిమ్మకు నీరు ఎక్కినట్టు వ్యవహరిస్తున్నట్లు ఉందని ఆయన అన్నారు, మూసి ప్రక్షాళన నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి భారీ స్కామ్ కు తెరలేపాడని ఆరోపించారు. అరెస్టులు, నిర్బంధాలు మాకు కొత్త కాదని తెలంగాణ ఉద్యమంలో ఇలాంటివి ఎన్నో చూసామని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని కుట్రలకు పాల్పడిన నాయకులు కార్యకర్తలు ధైర్యంతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అరాచకాన్ని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు.సీసీఐ కేంద్రాలు ఏర్పాటు చేశారు గాని పత్తి కొనుగోలు జరగడం లేదు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను దళారులు దోచుకుంటున్నారు,ఆగస్టు నెలలోనే పూర్తిస్థాయిలో ప్రతి రైతుకు ఎలాంటి ఆంక్షలు లేకుండా రెండు లక్షల రుణమాఫీ చేస్తానని చేయకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట తప్పారు, ఇప్పటివరకు రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ కాలేదు, రైతుబంధు విషయంలో కూడా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంది ఎకరానికి 15 వేల రూపాయలు అందిస్తామని ఇప్పుడు రెండు పంటలైన ఇంకా రైతుబంధు నిధులు విడుదల చేయలేదు, ఎకరానికి రెండు పంటలకు 30 వేల రూపాయలు వెంటనే ప్రభుత్వం విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు, కాంగ్రెస్ ప్రభుత్వం మాట ఇచ్చిన ప్రకారం వరి ధాన్యానికి క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ అందించాలని కోరారుగ్రామ పంచాయతీలకు నిధులు విడుదల చేయకుండా గ్రామ పంచాయతీలలో పూర్తిగా అభివృద్ధి ఆగిపోయిందని వెంటనే గ్రామపంచాయతీలో నిధులు విడుదల చేయాలని కోరారు, వంద రోజులలో 6 గ్యారెంటీ ల అమలు ఏమైంది, 4000 పెన్షన్, రేషన్ కార్డులు, ఇండ్లు, కళ్యాణ లక్ష్మి తులం బంగారం, మహిళలకు ప్రతి నెల 2500 వెంటనే సంక్షేమ పథకాలకు నిధులు కేటాయించాలని ప్రజా సంక్షేమపై పూర్తిస్థాయిలో ప్రభుత్వం దృష్టి పెట్టాలని కోరారు, ఈ కార్యక్రమంలో మర్రిగూడ మండల మాజీ రైతుబంధు సమితి కన్వీనర్ బచ్చు రామకృష్ణ ,ఎఫ్ఎసిఎస్ శివన్నగూడ చైర్మన్ బాలం నరసింహ, మాకం చంద్రశేఖర్ ఆంగోత్ హరిప్రసాద్ తదితరులు ఉన్నారు

